జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 101 | హైదరాబాద్, ఫిబ్రవరి 01 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# ఆత్మ నిర్భర్ భారత్‌లో మహిళల పాత్ర కీలకం..

## రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ ఆలయ ప్రస్తావన

ఢిల్లీ: పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగిస్తున్నారు. కరోనా మహమ్మారిపై భారత్ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అయతే కేంద్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ 2022-23 బడ్జెట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. అటు కరోనా ప్రతికూల పరిస్థితులు, ఇటు ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యలో కేంద్రం ఎలాంటి ప్రకటన చేయనుందనేది ఆసక్తికరంగా మారింది. కరోనా మహమ్మారిపై భారత్ పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. దేశాభివృద్ధి ప్రయాణంలో దోహదపడిన వ్యక్తులను స్మరించుకుంటున్నానని అన్నారు. దేశ సురక్షిత భవిష్యత్ కోసం గతాన్ని గుర్తుతెచ్చుకోవడం ముఖ్యమని, వచ్చే 25 ఏళ్లపాటు పునాదులు పటిష్టంగా ఉండేలా ప్రభుత్వం కృషిచేస్తోంది అన్నారు. ఏడాది కంటే తక్కువ వ్యవధిలో 150 కోట్ల వ్యాక్సినేషన్లు అధిగమించామని, భారత వ్యాక్సిన్లు కోట్లమంది ప్రాణాలను కాపాడాయని వివరించారు. అర్హులైన 90 శాతం కంటే ఎక్కువమంది మొదటి డోసు టీకా తీసుకున్నారని, ప్రభుత్వ సున్నిత విధానాలతో సామాన్యులకు సులభంగా వైద్యసేవలు అందుతున్నాయన్నారు. సామాన్యులకు సులభంగా ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. కోట్లమంది ఆయుష్మాన్ భారత్ కార్డులను పొందారన్నారు. డిజిటల్ ఇండియాకు యూపీఐ విజయవంతమైన ఉదహరణ అని, డిజిటల్ చెల్లింపులు అంగీకరిస్తున్నారనేందుకు గొప్ప ఉదాహరణ అని చెప్పారు. కరోనాపై పోరాటంలో భాగమైన ఫ్రంట్‌లైన్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు రాష్ట్రపతి. అంబేద్కర్ ఆదర్శాలను మార్గదర్శక సూత్రంగా ప్రభుత్వం పరిగణిస్తుందని, ప్రభుత్వ కృషితో యోగా, ఆయుర్వేదం, సంప్రదాయ వైద్యానికి ఆదరణ పెరుగుతోందన్నారు. జనఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరకు అందుబాటులో మందులు ఉన్నాయని, మందులు తక్కువ ధరతో ప్రభుత్వం చికిత్స ఖర్చును తగ్గించిందని వెల్లడించారు. అలాగే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నడిపించడంలో మహిళల పాత్ర కీలకమన్నారు.

**ప్రధానమంత్రి స్వనిధి యోజనతో వీధి వ్యాపారులకు ప్రయోజనం**

ప్రధానమంత్రి స్వనిధి యోజనతో వీధి వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందని, ఇప్పటివరకు 28 లక్షలమంది వీధి వ్యాపారులు ఆర్థిక సాయం పొందారన్నారు. వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆన్‌లైన్‌తో అనుసంధానం చేస్తోందని, (మిగతా 2లో..)

## తెలంగాణ కేంద్రంగా భారీ ఆయిల్ రిగ్గులు..

# తయారు చేయనున్న డ్రిల్‌మెక్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి సంస్థ వచ్చింది. ఆయిల్ డ్రిల్లింగ్ రిగ్ మ్యానుఫ్యాక్చరింగ్ దిగ్గజ కంపెనీ డ్రిల్‌మెక్ ఎస్‌పిఏ హైదరాబాద్‌లో 200 మిలియన్ డాలర్ల (రూ.1500 కోట్ల )భారీ పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఏడాదికి 200 మిలియన్ డాలర్ల టర్నోవర్ ఉన్న డ్రిల్‌మెక్, మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ గ్రూప్‌కు అనుబంధ సంస్థ. తెలంగాణలో ఆయిల్ రిగ్‌లు మరియు అనుబంధ పరికరాల తయారీ కోసం డ్రిల్‌మెక్ ఇంటర్నేషనల్ హబ్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు వాణిజ్య శాఖతో డ్రిల్‌మెక్ అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. సిమోన్ ట్రెవిసాని, తెలంగాణ పరిశ్రమలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్‌లు ఎంఓయూపై సంతకాలు చేశారు. చమురు, ఇందనం వెలికితీసే హైటెక్ రిగ్గులను తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసి వినియోగంలోకి తెచ్చిన ఘనత మేఘా ఇంజనీరింగ్ సొంతం చేసుకుంది. ఆన్‌షోర్, ఆఫ్‌షోర్లో చమురు వెలికితీసేందుకు అవసరమైన అత్యాధునిక డ్రిల్లింగ్ రిగ్గుల తయారీతోపాటు, వర్క్‌ఓవర్ రిగ్‌ల రూపకల్పన, తయారీ, సరఫరాలో గ్లోబల్ లీడర్‌గా ఉంది. డ్రిల్లింగ్ రిగ్గులకు అవసరమైన విస్తృత శ్రేణి విడిభాగాల తయారీలో కూడా ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రతిష్టతలను సొంతం చేసుకుంది. డ్రిల్‌మెక్ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 600 డ్రిల్లింగ్ రిగ్‌లను పంపిణీ చేసింది. రిగ్గుల రూపకల్పనలో అనేక వినూత్న డిజైన్లను అభివృద్ధి చేసి ప్రపంచవ్యాప్తంగా పేటెంట్లను పొందింది. ఇటలీలోని పోడెన్‌జానో పిసి కేంద్రంగా (మిగతా 2లో..)



# సమతా స్ఫూర్తి బోధనలు ఎంతో అవసరం

## చిన్నజీయర్ స్వామి



హైదరాబాద్: ప్రస్తుత సమాజానికి సమతా స్ఫూర్తి బోధనలు ఎంతో అవసరమన్నారు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి. ఫిబ్రవరి 2 నుండి 14వ తేదీ వరకు శ్రీరామానుజ సహస్రాబ్ది వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న భయంకరమైన వైరస్.. అసమానతను పొగొట్టేందుకే ఈ ప్రయత్నమన్నారు చినజీయర్ స్వామి. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది శ్రీ రామానుజాచార్యుల వారన్నారు త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి. రామానుజాచార్యుల వెయ్యేళ్ల పండుగను ఫిబ్రవరి 2 నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. కరోనా నిర్మూలన కోసం 1035 కుండాల యాగం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో అసమానతలు పెరిగిపోయాయని స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి అంతరంగంలో అహంకారం అనే జబ్బును నయం చేసేందుకు సమతా స్ఫూర్తి అనే మందును వెయ్యేళ్ల క్రితమే రామానుజాచార్యులు కనిపెట్టారని జీయర్ స్వామి తెలిపారు. (మిగతా 2లో..)




## ఎన్నికల ప్రచారంపై ఈసీ కీలక నిర్ణయం..

ఢిల్లీ :ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంపై ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 1000 మందితో బహిరంగ సమావేశాలు నిర్వహించడానికి ఈసీ అనుమతించింది. అలాగే ఇంటింటి ప్రచారంలో ఇప్పటివరకు 10 మందికే అనుమతి ఉండగా.. తాజాగా ఆ సంఖ్యను 20కి పెంచింది. ఇక (మిగతా 2లో..)

# ప్రధాని ఏమాత్రం సారం లేని ప్రసంగం చేశారు



న్యూఢిల్లీ: ఎల్‌ఏసీ వద్ద చైనా దురాక్రమణ, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, రైల్వే రిక్రూట్‌మెంట్... తదితర అంశాలపై ప్రధాని మోడీ ఒక్క ముక్క కూడా మాట్లాడలేదన్నారు కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ప్రధాని మీడియా సమావేశంపై రాజ్యసభలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు . ప్రధాని ఏమాత్రం సారం లేని ప్రసంగం చేశారని అన్నారు. ప్రధాని తన ప్రసంగంలో, 2014 నుంచి ప్రభుత్వం చేసిన పనులు గురించి మాట్లాడరని, ఎల్‌ఏసీ వద్ద చైనా దురాక్రమణ, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, రైల్వే రిక్రూట్‌మెంట్...తదితర అంశాలపై ఒక్క ముక్క కూడా మాట్లాడలేదని అన్నారు. ఆయన మాటల్లో సారం అంటూ ఏమీ లేదని, ఆయన మాటలు ప్రభుత్వ వైఫల్యాలకు అద్దంపడుతున్నాయని విమర్శించారు. దీనికి ముందు, మీడియాతో ప్రధాని మాట్లాడుతూ, దేశాభివృద్ధికి ఇదే కీలక సమయమని, దేశ ఆర్థిక పురోగతి, వ్యాక్సినేషన్ కార్యక్రమం వంటి అంశాల్లో ప్రపంచానికి భారత్‌పై మరింత విశ్వాసం పెంపొందించేలా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు వేదక కావాలని అన్నారు. వీటిపై అర్ధవంతమైన చర్చకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు.

# కమలదళంతో గులాబీదళం ఢీ అంటే ఢీ..

## పార్లమెంటులో తొలి రోజు నుంచే..

ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజు నుంచే టిఆర్ఎస్ నిరసనలకు దిగింది. రాష్ట్రపతి ప్రసంగాన్ని టిఆర్ఎస్ ఎంపీలు బహిష్కరించారు. రాష్ట్రం పట్ల కేంద్రం వైఖరికి నిరసనగా రాష్ట్రపతి ప్రసంగానికి దూరంగా ఉంటున్నట్లుగా ప్రకటించారు టిఆర్ఎస్ ఎంపీలు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. టిఆర్ఎస్ ఎంపీలు ఈరోజు సాయంత్రానికి ఢిల్లీ చేరుకోనున్నారు. విభజన హామీలు,ఆర్థిక సంఘం సిఫారసులు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, జీఎస్టీ నిధులు సహా 23 అంశాలపై పోరాడాలని ఎంపిలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేసిన సంగతి తెలిసిందే. అయితే.. బడ్జెట్ లో తెలంగాణకు సరైన కేటాయింపులు లేకపోతే పార్లమెంట్ లో నిరసనలు కొంసాగించాలని నిర్ణయించారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాలపై పార్లమెంటు లోపలా బయటా పోరాడాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం కేంద్రం పై తీవ్ర ఒత్తిడి తేనున్నారు టిఆర్ఎస్. ఇదిలావుంటే పార్లమెంట్‌లో తొలి రోజు రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ ఆలయ ప్రస్తావన చేశారు. రామప్ప ఆలయం గురించి రాష్ట్రపతి మాట్లాడారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు తీసుకొచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.



స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# మళ్లీ గులాబీ జెండా ఎగరాలే...

- పెద్దపెల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత
- బాల్కసుమన్ కు ఘనంగా స్వాగతం పలికిన టిఆర్ ఎస్ శ్రేణులు
- జిల్లా కేంద్రంలో బారీ బైక్ ర్యాలీలు
- ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెడుతా బాల్కసుమన్





మంచిర్యాల బ్యూరో, జనవరి31, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లాలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని పెద్ద పెల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. ప్రభుత్వం విప్పు ,చెన్నూరు శాసనసభ్యుడు బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్రం సమితి జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటి సారి జిల్లా కు వచ్చిన నేపథ్యంలో జిల్లా కేంద్రం లోని యంఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకుల ను , కార్యకర్తలను , ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయం తో జిల్లాను తెరాస కంచుకోటగా మార్చాలని అన్నారు. ప్రభుత్వ విప్పు గా , శాసనసభ్యులుగా ప్రజల , ప్రభుత్వం మన్ననలు పొందారని ,ఇప్పుడు తెరాస జిల్లా అధ్యక్షులుగా బాల్క సుమన్ మరింత బాధ్యతగా జిల్లా లో తెరాస ను విజయంపంథాలో నడుపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**బాల్కసుమన్ కు ఘనంగా స్వాగతం పలికిన తెరాస శ్రేణులు**

తెలంగాణ రాష్ట్ర సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడుగా చెన్నూరు శాసనసభ్యుడు బాల్కసుమన్ మొదటి సారి సోమవారం జిల్లా కు వచ్చిన నేపథ్యంలో జిల్లా టిఆర్ఎస్ శ్రేణులు ఆయనకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇందారం నుండి జిల్లా కేంద్రం వరకు భారీగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. గద్దెరాగడి లోని యంఎన్ఆర్ గార్డెన్ లో అభినందన సభ నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాల్కసుమన్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ కు ధన్యవాదా లు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో మూడు అసెంబ్లీ స్థానాలు భారీ మెజారిటీతో గెలుస్తాం అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు , నడిపెల్లి దివాకర్ రావు , దుర్గం చిన్నయ్య , నాయకులు నల్లాల ఓదేలు , జడ్పీ చైర్మన్ బాగ్యలక్ష్మీ , జిల్లా లోని ఎంపిటిసిలు, జడ్పీటీసీ లు ,సర్పంచ్ లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం లో ప్రభుత్వ విప్

**సామినేని ఉదయభాను దంపతులు**



పెనుగంచిప్రోలు జనవరి 30 ప్రతినిది. : పట్టణంలోని జరుగుతున్న అమ్మవారిరంగుల మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభానుమరియు వారి సతీమణి విమలాభాను శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తి రుపతమ్మ అమ్మవార్లను సతీసమేతంగా దర్శించుకొ ని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మావతి శ్రీదేవికి ప్రశంసా పత్రం అందించిన జిల్లా అధికారులు



పొన్నూరు జనవరి31( ప్రజా పాలన ప్రతినిధి) :గత 20 సంవత్సరాలుగా శ్రీ సేవా సమితి స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్న పొన్నూరు పట్టణానికి చెందిన శ్రీ సేవా సమితి పౌండర్ పద్మావతి శ్రీదేవికి సోమవారం జిల్లా అధికారులు కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున ప్రశంసా పత్రం ప్రకటించింది. పద్మావతి శ్రీదేవి సమయానుకూలంగా లేకపోవడంతో సోమవారం ఆమెకు జిల్లా అధికారులు ప్రశంస పత్రాన్ని అందించారు. తమ సేవలను గుర్తించి ప్రభుత్వం ప్రశంసాపత్రాన్ని ఇచ్చినందుకు అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన సేవా కార్యక్రమాలను మునుముందు విస్తరింప చేస్తానని ఆమె అన్నారు.

## అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీ ఎన్నికల ఓటరు జాబితా సిద్ధం

పొన్నూరు జనవరి31( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు అంజుమాన్ ఏ ఇస్లామియా కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక కొద్ది రోజులలో జరగనుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వం పొందిన అంజుమాన్ ఏ ఇస్లామియా సభ్యుల ఓటరు జాబితా సిద్ధమైనట్లు కోర్ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అంజుమన్ కమిటీ కార్యాలయంలో ఓటరు జాబితా సిద్ధం గా ఉంటుందని సభ్యులు తమ పేర్లు చూసుకోవాలని వారు తెలిపారు. కమిటీ ఎన్నికలు పొన్నూరు పట్టణంలో శాంతియుతంగా క్రమబద్ధంగా నిర్వహించేందుకు కోర్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఓటరు జాబితాను పరిశీలించు కొనవచ్చునని ఏమైనా మార్పులు అభ్యంతరాలు ఉన్నచో ఆఫీసులో ఉన్న ఓటరు లిస్టు పరిశీలన కమిటీకి తెలియజేసిన సరిచేయబడును అంజుమన్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు ఓటర్ లిస్టు నందు తమ పేరును సరి చూసుకోగలరు. ఫైనల్ లిస్ట్ అయిన తర్వాత అభ్యర్థనలు స్వీకరించబడవు అని వారు పేర్కొన్నారు.

## వాటర్ వర్క్స్ ను పరిశీలించిన చైర్ పర్సన్

నరసాపురం, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 1వార్డు శ్రీహరిపేటలో ప్రధాన రక్షిత మంచి నీటి సరఫరా విభాగాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సోమవారం పరిశీలించారు. మంచినీటి చెరువు ప్రాంగణం అంతా పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆలం, క్లోరినేషన్ పనులను పరిశీలించారు. సిబ్బంది యొక్క హాజరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు మంచినీటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు .రక్షిత మంచినీటి సరఫరా చేసేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ బర్రి జయరాజు, సోమరాజు భరత్, కావలి నాని, ఏఈ సునీల్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరోనాకు మించిన వ్యాధి నేడు సమాజాన్ని పట్టి పీడిస్తోంది..

(మొదటి పేజీ తరువాయి)

సమాజంలో అనేక రకాల విశ్వాసాలు ఉంటాయన్నారు చినజీయర్‌స్వామి. అయినా ఒక్క సమాజంగా మానవుడు బతకుతున్నారన్నారు. మనుషులపై ఆధిపత్యం ప్రదర్శించే స్థితిని ప్రస్తుత రోజుల్లో చూస్తున్నామన్నారు. ఇదే అంతరంగిక రోగమని..మనిషిలోని అహంకారమే దీనికి కారణమన్నారు. బయట వచ్చే రోగాలకే కాదు, అంతరంగికమైన జబ్బులకు కూడా మందులను కనుక్కోవాలన్నారు. మనిషిలోని అహంకారానికి మందును రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే కనిపెట్టారని జీయర్ స్వామి ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమతా స్ఫూర్తే మనిషిలోని అహంకారాన్ని తుదముట్టిస్తుందని రామానుజాచార్యులు చెప్పారని జీయర్ స్వామి తెలిపారు.మన దేశం, ధర్మం, సంస్కృతిపై అనేక దాడులు జరుగుతున్నాయన్నారు చినజీయర్ స్వామి. పూర్వీకుల వైభవాన్ని మరిచిపోయామని తిరిగి గుర్తుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానవసేవయే..మాధవసేవ కాదని మాధవసేవయే..సర్వప్రాణుల సేవ అన్నారు జీయర్‌స్వామి. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్త్రీలకు ఉన్న సాధికారతను మన వేదాలు గుర్తించాయని..ఇది భారతీయ ఆత్మ అన్నారు. మహిళలకు అగ్రాధిపత్యం ఇవ్వాలనే పద్ధతిని రామానుజాచార్యులు రూపుదిద్దారన్నారు.శరీరంలోని అన్ని అవయవాలు కలిసి పనిచేసినట్టుగానే సమాజంలో అందరికి సమాన అవకాశాలు ఉండాలన్నదే సమతా స్ఫూర్తి ఉద్దేశ్యమని చినజీయర్ చెప్పారు. ప్రతి వ్యక్తి భగవంతుడి సంతానమేనన్నారు. ముచ్చింతల్‌లోని సమతామూర్తి కేంద్రంలో 108 దివ్యక్షేత్రాల ప్రతిరూపాలను ఏర్పాటు చేశామన్నారు త్రిదండి చినజీయర్‌స్వామి.

## తెలంగాణ కేంద్రంగా భారీ ఆయిల్ రిగ్గులు.. తయారు చేయనున్న డ్రిల్‌మెక్

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్టర్డ్ కార్యాలయం ఉన్న డ్రిల్‌మెక్ కంపెనీని 2020లో MEIL గ్రూప్ కొనుగోలు చేసింది. డ్రిల్‌మెక్ SpA, తెలంగాణ పరిశ్రమలు వాణిజ్య శాఖ, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి రిగ్గు పరికరాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి స్పెషల్ పర్పస్ వెహికల్‌ని ప్రారంభించనుంది.ఈ సందర్భంగా డ్రిల్మెక్ ఎస్.పి.ఎ. సీఇఒ సిమోన్ ట్రెవిసాని మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం గొప్ప గౌరవమని, ఈ డ్రిల్లింగ్ రిగ్గుల తయారీ యూనిట్ దేశంలో ఇంధన భద్రతకు భరోసా ఇస్తుందని అన్నారు. అంతేకాకుండ, భారత దేశంలో పెట్టుబడులకు, పరిశ్రమల స్థాపన కు స్నేహపూర్వక మరియు అనుకూలం వాతావరణం కల్గిన తెలంగాణలో 200 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టి 2500 మందికి ఉపాధి కల్పించడం డ్రిల్మెక్ ఎస్.పి.ఎ. కు గర్వకారణం అని తెలిపారు. భవిష్యత్తు లో డ్రిల్మెక్ హైడ్రోజన్ ఇంధన ప్రాజెక్ట్ ని భారత్ లోకి తీసుకొస్తాము అని తెలిపారు.తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. డ్రిల్మెక్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడి పెట్టి, ఆయిల్ రిగ్గుల తయారి గ్లోబల్ హబ్ ఏర్పాటును అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున అనవసరమైన వనరులను సమకూర్చడమ్ తో పాటు ఔత్స్కమైన ప్రొత్సాహకాలను అందిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నా ఇతర డ్రిల్లింగ్ వ్యవస్థలో ఉండే కంపెనీలను కూడా తెలంగాణకు తీసుకురావలని డ్రిల్మెక్ సిఈఒ సిమోని ట్రెవిసానిని కోరారు.డ్రిల్మెక్ ఇంటర్నేషనల్ సి ఇ ఒ ఉమా మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ ఎంఓయూ చేసుకోవడం ఎంతో ఆనందదాయకం. ఇది హైదరాబాద్ లో ఏర్పాటు చేయబోయే మ్యానుఫ్యాక్చరింగ్ గ్లోబల్ హబ్ కి తొలిమెట్టు. ప్రపంచ వ్యాప్తంగా డ్రిల్మెక్ కి 1 బిలియన్ డాలర్ల విలువ గల ఆర్డర్స్ వచ్చాయి. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నాణ్యత గల మానవ వనరులను తీర్చిదిద్దుతాము అని తెలిపారు.

## ఆత్మ నిర్భర్ భారత్‌లో మహిళల పాత్ర కీలకం..

(మొదటి పేజీ తరువాయి)

ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కులతో భారీగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు. ఎంఎస్ఎంఈలకు చేయూత కోసం రూ. 3 లక్షల కోట్ల రుణాలు లభించినట్లు చెప్పారు. ఈ ఏడాది 10 రాష్ట్రాల్లోని 19 ఇంజినీరింగ్ కళాశాలల్లో 6 స్థానిక భాషల్లో బోధన కొనసాగుతోందన్నారు. క్రీడారంగ బలోపేతానికి వివిధ పథకాలు, సౌకర్యాలు కల్పించామని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోజుకు 100 కి.మీ. రహదారుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. భారత్‌మాల కింద రూ. 6 లక్షల కోట్లతో 20 వేల కి.మీ. మేర ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణం జరిగిందన్నారు.

**రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ ఆలయ ప్రస్తావన**

ఇక బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రసంగించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తెలంగాణ ఆలయ ప్రస్తావనను తీసుకువచ్చారు. రామప్ప ఆలయం గురించి మాట్లాడారు. రామప్ప ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు తీసుకొచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల ప్రచారంపై ఈసీ కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

భౌతిక ర్యాలీలు, రోడ్‌షోలను నిషేధాన్ని ఫిబ్రవరి 11వ తేదీ వరకు పొడిగించింది. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐదు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఎన్నికల ప్రధాన అధికారులతో సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియపై ఆరా తీసింది. అనంతరం ఎన్నికల ప్రచారానికి పలు మినహాయింపులను ఇచ్చింది. ఇండోర్ లో జరిగే సమావేశాలకు 500మందికి అనుమతిచ్చింది కోవిడ్ నిబంధనలు పాటిస్తూ.. బహిరంగ ప్రదేశాల్లో ప్రచారానికి వినియోగిస్తున్న వీడియో వ్యాన్లకు అనుమతిచ్చింది. అయితే ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు కోవిడ్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించింది. దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేయనున్నట్టు ఈసీ వర్గాలు తెలిపాయి.

## మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు పంపిణీ

చిలకలూరిపేట:(ప్రజా పాలన)75వసంతాలు భారత వజ్రోత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు మహాత్మాగాంధీ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీ జరిగింది. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రమణ్యం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వీరి చేతులమీదుగా బహుమతి ప్రధానం జరిగింది.ఈ సందర్భంగా శివ సుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు మహాత్ముని జీవిత చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఏంతో ఉందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో రాజీ పడొద్దు: అరవింద్

నరసరావుపేట. ప్రజాపాలన : ప్రజా చైతన్య యాత్ర చాలా బాగుంది. నియో జకవర్గంలో మంచి స్పందన వస్తుంది. ఫీడ్ బ్యాక్ కూడా బాగుంది. కార్యక్ర మాన్ని కంటిన్యూ చెయ్.నరసరావుపే ట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబుకి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి నరసరావుపేట నియోజకవర్గంలో కార్యక్రమాలు గురించి ఆరా తీశారు.

**చింతామణి నాటక రద్దుపై నిరసన వ్యక్తం చేస్తున్న కళాకారులు**

నందిగామ జనవరి 30 ప్రజా పాలన ప్రతినిధి:ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చింతామణి నాటకం పై తీసు కు వ చ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నం దిగామ నియోజకవర్గ కళాకారుల సమాఖ్య ఆ ధ్వ ర్యంలో నందిగామ తహశీల్దార్ కార్యాలయం ఎదు ట నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డిప్యూటీతహసీల్దార్ వి నతిపత్రం అందించారు,అనంతరం వక్తలు మాట్లాడు తూ అయ్యా ముఖ్యమంత్రి చింతామణి నాటకంలో ఆర్య వైశ్యులను కించపరిచే సన్నివేశాలు ఏమైనా ఉంటే వాటిని తొలగించే విధంగా సాంస్కృతిక శాఖ ద్వారా చర్యలు చేపట్టాల్సింది పోయి ఏకంగా నాట కాన్ని నిషేధించడం అనేది కళాకారులను, చింతామ ణి నాటక రచయిత కీ!శే!శ్రీ కాళ్ళకూరి నారాయణని అవమానించడమేనని మీరు తీసుకు వచ్చిన జీవో ను పునఃసమీక్షించి చింతామణి నాటకాన్ని ప్రదర్శించే విధంగా వెంటనే జీవోను తీసుకురావాలి లేదంటే కళా రంగాన్ని నమ్ముకొని బతుకుతున్న కళాకారుల పొట్ట కొట్టడమే కాకుండా సమాజానికి ఒక మంచి సందేశా న్ని అందిస్తున్నటువంటి వివరణాత్మకమైన సందేశాత్మ కమైనటువంటి చింతామణి నాటకాన్ని మీరు అడ్డుకు న్న వారు అవుతారని కళాకారులు వాపోవుచున్నారు అని అన్నారు.

## నోటీసులిచ్చే అధికారం పీసీసీకి లేదు

**సీనియర్ నేత కొక్కిరాల ప్రేంసాగర్ రావు**

**ఏఐసీసీ సభ్యుడు ప్రేమ్‌సాగర్‌కి షోకాజ్ నోటీసులు**

**ఘాటుగా స్పందించిన సీనియర్ నేత**

**టీపీసీసీ పరిధి కాదని చురకలు**

మంచిర్యాల బ్యూరో, జనవరి31, ప్రజాపాలన :కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వీ హనుమంతరావు పర్యటనకు వచ్చినప్పుడు మరో సీనియర్ నేత కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మద్దతుదారులు, అనుచరులు తీవ్ర దుర్భాషలాడారని.. కొక్కిరాలపై చర్యలు తీసుకోవాలని పీసీసీకి ఫిర్యాదు చేశారు. పార్టీ ఆదేశాల మేరకు మంచిర్యాల వెళ్తే కొక్కిరాల అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేశారని.. తనను అడ్డుకున్నారనిహావీహెచ్‌హాతెలిపారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. చర్యలు తీసుకోకుంటే గాంధీ భవన్ ముందు మౌన దీక్ష చేస్తానని చెప్పడంతో ఎట్టకేలకు పీసీసీ కొక్కిరాల ప్రేంసాగర్ రావు కు షోకాజ్ నోటీసులిచ్చింది. దీంతో వీహెచ్ తన పంతం నెగ్గించుకున్నారన్న ప్రచారం జరిగింది. అయితే పీసీసీ ఇచ్చిన షోకాజ్ నోటీసులపై సీనియర్ నేత కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు కూడా అదే స్థాయిలో స్పందించారు. తనకు నోటీసులిచ్చే అధికారం పీసీసీకి లేదని తేల్చిచెప్పేశారు. సోమవారం గాంధీభవన్ లో మాట్లాడిన ఆయన తనకు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తాను ఏఐసీసీ సభ్యుడినని.. తనకు షోకాజ్ నోటీసు ఇచ్చే పరిధి పీసీసీ క్రమశిక్షణ కమిటీకి లేదని స్పష్టం చేశారు. రాజ్యసభ మాజీ సభ్యుడు వీ హనుమంతరావును దూషించినట్లు జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదన్నారు. అయినప్పటికీ షోకాజ్ నోటీసుకి సమాధానం ఇస్తానని ఆయన చెప్పారు. ప్రస్తుతం తాను అధిష్టానం అప్పజెప్పిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజీగా ఉన్నానని చెప్పారు. ఇప్పటికే లక్షా 5 వేల సభ్యత్వాలు పూర్తయ్యాయని.. అవి ఇంకా పెరుగుతాయని ఆయన తెలిపారు.



## అళ్ళపాడు మొక్కల పెంపక నర్సరీని పరిశీలించిన ఏ పి డి



బోనకల్, జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం అళ్లపాడు గ్రామ నర్సరీ నీ ఏపీ డి శ్రీనివాసరావు తనిఖీ చేయడం జరిగింది. 2022 సంవత్సరానికి గాను ఏర్పాటు చేసిన మొక్కల పేంపక క్షేత్రాలను సందర్శించి వాటి బాగోగులు ఎలా ఉన్నాయి అని పరిశీలించి పేరిగే మొక్కలను ముందు నుంచే మంచిగా పేరిగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు చేసారు. నర్సరీ లో పేంచే ప్రతి మొక్క గ్రామ ప్రజలకు ఉపయేగపడేవిదంగా పేంచాలని, గత సంవత్సరం మంచి గా ఉన్నాయని, ఈ సంవత్సరం కూడా మంచి గా పేంచాలని వన సేవకురాలు పార్వతి కి సూచనలు సలహాలు తెలియజేశారు. అయన వేంట వి జి యస్ టేక్కికల్ రంజిత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి పరశురామ్ , పంచాయతీ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ..



తల్లాడ, జనవరి 31 (ప్రజాపాలన న్యూస్): మండల పరిధిలో పినపాక గ్రామంలో మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరైన డ్రైనేజీ పనులకు సోమవారం ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో మండల పరిషత్ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. తల్లాడ మండలంలో గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే భారీగా నిధులు మంజూరు చేయించారని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దుగ్గి దేవర వెంకట్ లాల్, ఎంపీటీసీ తెల్లపుట్ట మాధవి, పంచాయతీ కార్యదర్శి సుధీర్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఎన్నారైల ఆర్థిక చేయూత



బోనకల్, జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధి లోని గోవిందపురం (ఎల్) గ్రామానికి చెందిన కోసూరి శ్రీనివాసరావు మమత దంపతుల కుమార్తె ఇంజనీరింగ్ విద్యార్థి నవ్య కు అమెరికాలో స్థిరపడిన ఎన్నారైలు లోకేష్ నాయుడు మరియు జాస్తి వెంకట్ గార్ల సహాయంతో 70 వేల రూపాయల విలువగల ల్యాప్టాప్ మరియు విద్యార్థి హాస్టల్ ఖర్చులకు సంబంధించి ఒక సంవత్సరం ఖర్చు రూ 50 వేల రూపాయలు అందించడం జరిగింది.శ్రీనివాసరావు కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ సహాయం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు లోకేష్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించిన ఎన్నారైలకు శ్రీనివాస రావు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. లాప్టాప్ మరియు 50 వేల రూపాయల విలువ చేసే చెక్కు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాంబాబు కుటుంబ సభ్యులు రాణి, సురేష్ ,రేణుక ,సుమంత్, సుశాంత్ ,బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..



తల్లాడ, జనవరి 31 (ప్రజాపాలన న్యూస్): కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను వంచించడంపై సోమవారం అఖిలపక్ష ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు తాతా భాస్కరరావ మాట్లాడుతూ 383 రోజుల రైతుల పోరాటం ఫలితంగా నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని మిగతా హామీలు మినిమం సపోర్ట్ ప్రైస్ రైతులపై పెట్టిన కేసులుపోరాటంలో మరణించిన రైతులకు ఎక్స్గ్రేషియా లక్కీంపూర్ ఘటనకు సంబంధించిన మంత్రి పై చర్యలు వంటి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే ప్రభుత్వం రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, పార్టీ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, చల్లా నాగేశ్వరావు, ముచ్చింతల చెన్నయ్య, పులి వెంకటనరసయ్య, షేక్ మస్తాన్, నరేష్, సిపిఐ యంయల్ నాయకులు లాల్ మియా, తెలుగుదేశం నాయకులు రావూరి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతు హామీలను అమలు పరచని కేంద్ర ప్రభుత్వం, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.....



ఎర్రుపాలెం జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొని వచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు పరుస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచక పోవడం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్తంగా విద్రోహ దినంగా పాటించాలని ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు రైతు సంఘం, ప్రజా సంఘాలు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ సాగు నల్ల చట్టాలను రద్దు పరచాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంవత్సర కాలం పాటు ధర్నా చేశారని రద్దు చేస్తానని హామీ ఇచ్చి రద్దు పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాటిని వెంటనే రద్దు పర్చాలని డిమాండ్ చేశారు. ఆందోళన సందర్భంగా పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని అమరవీరుల కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తదితర రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో రైతు వ్యతిరేక పాలనకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సగుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకట్రామయ్య, దేవరకొండ రామకృష్ణ, సుబ్బారెడ్డి, షేక్ బాబు, ఆవుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో కౌన్సిల్ సాధారణ సమావేశం



మధిరజనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: మధిర పురపాలక సంఘం నందు ఈ రోజు మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొండితోక లత అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది పలు తీర్మానంపై తీర్మానం జరగటం జరిగింది చైర్మన్ తెలిపారు.ఈ సమావేశము నందు మునిసిపల్ కమీషనర్ రమాదేవి , మునిసిపల్ ఇంజనీర్ వై.నరేష్ రెడ్డి మరియు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేద్దాం



ఇబ్రహీంపట్నం జనవరి తేది 31 ప్రజాపాలన ప్రతినిధి. జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు.టిఆర్ఎస్ పార్టీని సంస్థాగతంగా బలవంతమైన శక్తి గా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. క్యాంపు కార్యాలయంలో మండల మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు ఎంపీపీలు జెడ్పీటీసీలు. ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీకి చెందిన చైర్మన్లు ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్లు ఎంపిటిసిలు కౌన్సిలర్లు డైరెక్టర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు ప్రజాప్రతినిధులు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఆకాంక్షించారు ఈనెల 9న మంత్రులు కేటీఆర్ ఆర్ ఆర్, సబితా ఇంద్రారెడ్డి,నియోజకవర్గంలో 233 కోట్ల అభివృద్ధి పనులకు కి శంకుస్థాపన చేయడానికి విచ్చేయనున్నారు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం అనంతరం టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలో పార్టీ అధినేత క సీఎం కెసిఆర్ ఆర్ పర్యటన కూడా ఖరారు అవుతుందని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభించడంతో పాటు పండ్ల మార్కెట్ భూమిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల మున్సిపల్ పార్టీ సమావేశం వివిధ నిర్వహించాలని అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. కేటీఆర్ పర్యటన లో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్య వెంకట రమణ రెడ్డి గుంటూరు ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,చెవుల స్వప్న, ఎంపీపీ కృపేశ్ యాచారం జడ్పిటిసి చిన్నోళ్ళు జంగమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు చిలక బుగ్గ రాములు, కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్, కిషన్ గౌడ్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి సిద్ధాంతి కృష్ణారెడ్డి, కొప్పు జంగయ్య, అమరేందర్ రెడ్డి,

## యువకులు లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

### జడ్పీ చైర్పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 31 (ప్రజాపాలన, ప్రతినిధి) : యువకులు ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జడ్పీ చైర్పర్సన్ కోవా లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు లు అన్నారు. సోమవారం ఎం ఎం అండ్ ఐకాన్ కన్స్ట్రక్షన్ కార్యాలయం సోమవారం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ యువకులు తమ లక్ష్య సాధనకు కృషి చేస్తూ, స్వశక్తితో ఎదిగి అందరికీ ఆదర్శప్రాయం గా నిలిచి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ దేశ పురోగభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు. భవన నిర్మాణ రంగంలో అధునాతన సాంకేతిక తో పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు అరిగెల మల్లికార్జున్, జుమ్మి డి సౌందర్య, ఎం డి ఆమ్మద్, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అమ్మద్, నాయకులు అబ్దుల్లా బిన్ అమ్మద్, సాజిద్, సాలం, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్విండో చైర్మన్ ల జిల్లా అధ్యక్షుడికి సన్మానం

### జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 31 (ప్రజాపాలన, ప్రతినిధి) :సింగిల్విండో చైర్మన్ ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అలీ బిన్ అహ్మద్ ను జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి, తన క్యాంపు కార్యాలయంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన రైతులకు అందేలా కృషి చేయాలని సూచించారు. సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, నాయకులు అబ్దుల్లా అమాన్, సాజీర, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి చొరవతో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



ఎర్రుపాలెం జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని రాజుల దేవరపాడు ఎర్రుపాలెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, వేమిరెడ్డి వెంకట్ రెడ్డి-24,000 మరియు ఎస్కే కాసిం సాహెబ్-13,500 లకు మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీను, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపు రెడ్డి నాగిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జానీ భాషా, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీను, ఎర్రుపాలెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ మరియు మండల నాయకులు కంచర్ల వెంకట నరసయ్య మరియు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పల్లెల్లో కాంగ్రెస్ సభ్యత్వ పండగ....



ఎర్రుపాలెం జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: సోమవారం నాడు మండలంలోని ఎర్రుపాలెం, బనిగండ్లపాడు, నరసింహాపురం, మామునూరు, చొప్పకట్లపాలెం, భీమవరం ఎస్సీ కాలనీ తదితర గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డిసుధాకర్ రెడ్డి, సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో పల్లెపల్లెన విస్తృతంగా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్ చార్జ్ పెంద్ర అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి వయస్సుతో సంబంధం లేకుండా ప్రమాద బీమాను ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకే ప్రజలందరు తప్పకుండా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలందరు మక్కువ చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీను, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కె జానీ భాషా, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దేవరకొండ శీను సంబంధిత గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొనడం జరిగింది.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 01, ఫిబ్రవరి 2022

## కళాకారుడి బతుకుపళ్లెం

మహా కథకుడు ప్రేమ్‌చంద్ కాశీలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ ఆ రాబడితో బతకలేక సినిమాలకు రాద్దామని బొంబాయి చేరుకున్నాడు. తన మానవీయ, సామ్యవాద ధోరణులకు తగినట్టుగా ఒక సినిమాలో జీతం ఇవ్వని యజమానిపై కార్మికులు తిరగబడాలని రాశాడు. తర్వాత పెద్దగా సినిమాలు రాలేదు. తిరిగి కాశీకి చేరుకుంటే సొంత ప్రెస్ కార్మికులు జీతం కోసం సమ్మె చేశారు. పైగా సమ్మె చేయమని మీరే రాశారు కదా అన్నారు. ప్రేమ్‌చంద్‌కు అనారోగ్యం. క్షయ. జీవితాంతం నానా బాధలు పడ్డాడు. ఇంత గొప్ప కథకుడివి, నీ కష్టం ఏమిటి అని ప్రభుత్వం అడిగి ఉంటే ఆయన బతుకు మరోలా ఉండేది. తెలుగువారు గర్వించదగ్గ కథకుడు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి పాఠకులను, కళాభిమానులను నమ్ముకుని ఫుల్‌టైమ్ రైటర్‌గా ఉన్నాడు. ఆయన ఆత్మకథ 'అనుభవాలూ జ్ఞాపకాలూనూ' చదివితే రచయితగా ఎన్ని సన్మానాలు పొందాడో బతకడానికి అన్నే అవస్థలు పడ్డాడని అర్థమవుతుంది. చివరి రోజుల్లో ఆయన ఒక ధనవంతునికి లేఖ రాస్తూ 'నేను పోయాక నా భార్యకైనా సహాయం అందేలా చూడండి' అని ప్రాథేయపడటం కనిపిస్తుంది. నాజర్ బుర్రకథ చెబుతున్నాడంటే పల్లెల్లో టికెట్ షో కోసం కట్టిన అడ్డు తడికెలు జనం ధాటికి తెగి పడేవి. పల్నాటి వీరగాథను శౌర్యంతో పాడిన ఈ గాయకుడు చివరి రోజుల్లో శౌర్యంగా బతక లేక పోయాడు. సరైన ఇల్లు లేదు. అనారోగ్యం బాధించింది. ప్రభుత్వంలో పెద్దలందరికీ ఆయన తెలిసినా సరైన సమయంలో సహాయం అందలేదు. తమిళవాడైనా తెలుగు నేర్చుకుని తెనాలిలో ఉంటూ కథలు, నవలలు రాసిన శారద (నటరాజన్) హోటళ్లలో సర్వర్‌గా పని చేస్తూ దారుణమైన పేదరికంలో మరణించడం మనకే చెల్లింది. మద్రాసులో 1970ల కాలంలో జీతం చాలక కనిపించిన ప్రతివాణ్ణీ 'ఓ ఫైవ్ ఉందా' అని అడిగిన ప్రఖ్యాత తెలుగు కవిని చూసి, ఏడవలేక నవ్వి ముళ్లపూడి వెంకటరమణ 'అప్పారావు' పాత్రను సృష్టించాడని అంటారు. ఆ అప్పారావు 'ఓ ఫైవ్ ఉందా' అని అడగనివాడు లేడు. ఫైవ్ అంటే ఫైవ్ రూపీస్. ఒక కాలంలో ఫైవ్ రూపీస్ కోసం అల్లల్లాడిన కళాకారులు ఉన్నారు. నేడు ఓ ఫైవ్ థౌజండ్ కోసం చూసే వారూ ఉన్నారు.'కళ జమీందార్లకు మాత్రమే ఉండాల్సిన జబ్బు' అనేవాడు కార్టూనిస్టు మోహన్. రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి శ్రీమంతులు, రాజా రవివర్మ వంటి మహరాజులు కళను అభిమానించి సాధన చేశారంటే వాళ్లకు తిండికి ఢోకా లేకపోవడం ఒక కారణం. కాని కళ పట్ల ఉన్మత్తతతో దాని కోసమే జీవితాన్ని వెచ్చించాలని అనుకుంటే ప్రతిపూటా భోజనం వచ్చి 'నా చంగతేంటి?' అని అడక్క మానదు. భార్య, సంతానం, సంసారం... వీరు కూడా! కళలో రాణించాలి, సంసారాన్ని పోషించాలి అనేది అనాదిగా ఈ దేశంలో కళాకారులు ఎదుర్కొంటున్న విషమ పరీక్ష. 'పథేర్ పాంచాలి' నవలలో 1910 నాటి కరువు రోజుల్లో ఆ తండ్రి పల్లెటూళ్లోని భార్యను, కొడుకును, కూతురిని ఆకలికి వదిలి, వారి కోసం నాలుగు అన్నం ముద్దలు వెతకడానికి కవిగా, నాటక రచయితగా రాణించడానికి పట్నం వెళతాడు. కాని అతను రాడు. అతని కూతురు దుర్గ సరైన తిండి, వైద్యం లేక మరణిస్తే ఆ దయ నీయమైన మరణం పాఠకుణ్ణి వదలదు. కళకు ఈ దేశంలో పేదరికం అనే వదలని నీడ ఉంటుంది. ఆశ్రయం పొంది కళ రాణించింది చాల్నాళ్లు. రాజాశ్రయం, జమీందార్ల ప్రాపకం సంపాదించిన కళాకారులు తిండి నిశ్చింతతో బతికారు. అలా ఆశ్రయం పొంద నిరాకరించినవారు, పొందలేక పోయిన వారు ఎన్నో బాధలు పడ్డారు. నిజమైన కళాకారులు 'జీ హుజూర్' కొలువుకూ, జీతం రాళ్ల ఉద్యోగాలకు ఒదగరు. గొప్ప ప్రతిభ కలిగి, తమ కళతో సమాజానికి ఉల్లాసము, చైతన్యము, పరివర్తన ఇవ్వగలిగిన కళాకారులు ఎందరో నేడు కళను 'వీలున్న సమయాల్లో' సాధన చేస్తూ మిగిలిన సమయమంతా బతుకు తండ్లాటలో గడపవలసి వస్తున్నదన్నది వాస్తవం. కెనడా వంటి దేశాలలో 'నేనొక నవల రాస్తాను' అని దరఖాస్తు చేసుకుంటే పని చేసే సంస్థ పూర్తి శాలరీతో ఏడాది నుంచి రెండేళ్ల కాలం సెలవు మంజూరు చేసే వీలుందట. నవలాకారుడు గార్షియా మార్క్వెజ్ తన భార్యతో 'ఒక రెండేళ్లు ఇంటిని నెట్టుకు రాగలవా? పైసా ఇవ్వలేను. నవల రాసుకుంటాను' అనంటే ఆమె 'సరే' అంది. ఆమె ఇల్లు చూసుకోవడం వల్ల మార్క్వెజ్ 'హండ్రెడ్ ఇయర్స్ ఆఫ్ సాలిట్యూడ్' అనే క్లాసిక్ రాశాడు. నిజానికి ఆ రెండేళ్లు ఇంటిని నెట్టుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిది!కళాకారులు పరోక్ష శాసనకర్తలు. వారు సమాజానికి నైతిక పాలననూ, సాంస్కృతిక విలువలనూ కల్పిస్తారు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను అచ్చు వేయగలదు. కాని కళాకారులే ఏది మంచో, ఏది చెడో జనులకు కళాత్మక పద్ధతిలో హృదయాలకు ఎక్కేలా చేస్తారు. అందుకే కళాకారుల బాధ్యత ప్రభుత్వ బాధ్యత కూడా! తెలంగాణ ప్రభుత్వం పన్నెండు మెట్ల కిన్నెర వాద్యకారుడు మొగిలయ్యకు నివాసం, ఉపాధికి కోటి రూపాయలు మంజూరు చేయడం సంతోషకరమైన అంశం. ఇలా సమాజానికి ఉపయోగపడే, సీరియస్ కళాసాధనలో ఉండే సహాయం అందితే గొప్ప కళాసృష్టి చేయదలిచే కళాకారులకు మరింత నిర్మాణాత్మక పద్ధతిలో ప్రభుత్వ మద్దతు అందే ఆలోచన చేయాలి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కళాకారుల జీవన సమర్థనకు అవసరమైన ప్రయత్నాలు మొదలెట్టాలి. నకిలీ, కృత్రిమ, విశృంఖల, హానికారక వినోద కళల నుంచి దేశ ప్రజలను కాపాడాలన్నా, ప్రాదేశిక సంస్కృతిని నిలబెట్టుకోవాలన్నా ముందు కళాకారులను బతికించుకోవాలి. కళ బతుకు గాక కళాకారుని ఊపిరి యందు!

# ఏం సాధించామని ఈ సంబరాలు ?



పిల్లల రక్షణకు కేటాయించే బడ్జెట్లో 40 శాతం కోత విధించారు. అంటే క్రితం సంవత్సరం రూ. 1500 కోట్లు కేటాయించగా ఈ సంవత్సర బడ్జెట్లో కేవలం రూ. 900 కోట్లు మాత్రమే పిల్లల రక్షణకు కేటాయించారు. ఈ రకంగా కోతలు విధించే నేతలు...వున్న కాస్త బడ్జెట్‌ని కూడా ఎంత వరకు సక్రమంగా ఖర్చు చేస్తారన్నది ఒక ప్రశ్న. అందులో ఎంత భాగం ఆడపిల్లల అభ్యున్నతికి వినియోగిస్తారన్నది మరో పెద్ద ప్రశ్న. అంతే కాదు. ఈ సారి బడ్జెట్లో మహిళలు, పిల్లల పౌష్టికాహారంపై కేటాయింపులను 27 శాతం కుదించారు. ఈ విధంగా కేటాయింపులను తగ్గించుకుంటూ పోతే మరింతగా సంకట స్థితిలోకి నెట్టబడతారు. ఎప్పటి మాదిరిగానే మరో ఏడాది జాతీయ బాలికా దినోత్సవం (జనవరి 24) ముగిసింది. శుభాకాంక్షలు చెబుతూ, సెల్ఫీలు పెట్టుకుంటూ, 'బేటీ భారత్ కీ', 'గర్ల్ చైల్డ్ డే ఆన్ స్వస్థ్ భారత్' అంటూ హ్యాష్ ట్యాగ్‌ను ట్రెండ్ చేస్తూ, సంబరాలు జరుపమన్నారు. జరుపుకున్నారు కూడా. ఈ సెల్ఫీలు వేల సంవత్సరాలుగా నెలకొన్న అసమానతలను అంతం చేస్తాయా? ఆ హ్యాష్ టాగ్స్ బాలికల భవితను మహోన్నతంగా మార్చేస్తాయా ? 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ బాల్యవివాహ దురాచారం మన ఆడపిల్లలను పట్టి పీడిస్తూనే ఉంది. ఆడపిల్లల అభివృద్ధికి ఈ బాల్య వివాహాలు పెద్ద ఆటంకంగా మారుతున్నాయి. బాల్యవివాహ నిరోధక చట్టం విఫలమైందని బాల్య వివాహ నిషేధ చట్టం చేసుకున్నాం. కానీ, ఇప్పటికీ ప్రపంచంలో బాల్య వివాహాలు జరిగే ప్రతి ముగ్గురులో ఒకరు భారతీయ బాలికే కావడం చూస్తే మన చట్టాలు ఎంత పటిష్టంగా అమలవుతున్నాయో అర్థమవుతుంది. మరో పక్కన లింగ వివక్షను అరికట్టడంలో మన ప్రభుత్వాలు విఫలమవుతూనే ఉన్నాయి. 'సేవ్ ది గర్ల్ చైల్డ్' స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వే ప్రకారం లింగ వివక్ష వల్ల ప్రతి ఆరుగురు బాలికలలో ఒకళ్ళు మరణిస్తున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితి దాపురించడానికి కారణాలేంటి ?

**రక్తహీనత - పౌష్టికాహారలోపం**

ఎన్.ఎఫ్.హెచ్.ఎస్ 2019-21 సర్వే నివేదిక ప్రకారం 52.2 శాతం అంటే దేశంలో సగానికి పైగా గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారు. తల్లికే లేని ఆహారం బిడ్డకు ఎక్కడ నుండి వస్తుంది? ఇలాంటప్పుడు పుట్టింది ఆడ శిశువయితే ఆ బిడ్డ ఆకలి తీర్చాలన్నా లింగ వివక్ష అడ్డుపడుతుంది. 2015-16లో విడుదలైన ఎన్.ఎఫ్.హెచ్.ఎస్ నివేదికల ప్రకారం మన దేశంలోని 5 సంవత్సరాల లోపు పిల్లల్లో 35.7 శాతం బరువు తక్కువగా ఉండగా, 21 శాతం చాలా బలహీనంగా ఉన్నారు. మరో 38.4 శాతం ఎదుగుదల లోపాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం బడ్జెట్లో మహిళలు, పిల్లల పౌష్టికాహారంపై కేటాయింపులను పెంచాల్సింది పోయి 27 శాతానికి కుదించింది. దీనివలన ఈ పరిస్థితులు మరింత దయనీయంగా మారతాయి తప్ప ఏమీ మెరుగుపడవు.

**భారమవుతున్న విద్య**

విద్య విషయంలో ఆడపిల్లలు ఎంతటి వివక్షకు గురి అవుతారో తెలిసిందే. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులో, బడిలో మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు లేకపోవడమో, బడి దూరంగా ఉంటే అల్లరి మూకల వేధింపులో బాలికల చదువును కొనసాగించలేకపోవడానికి కారణమవుతున్నాయి. ఇవన్నీ ఇలా ఉంటే కరోనా మహమ్మారి వలన పాఠశాలలు మూతపడటంతో డిజిటల్ విద్యను అందించే స్తోమత లేక ఆడపిల్లలను చదువు మాన్పించే తల్లిదండ్రుల సంఖ్య మరింత పెరిగిపోయింది. 2014-15 విద్యా సంవత్సరంలో మన దేశంలో 3.88 శాతం అమ్మాయిలు ప్రాథమిక స్థాయి లోనే చదువుకు దూరం కాగా, మిగిలిన వారిలో 4.60 శాతం ప్రాథమికోన్నత విద్యతో చదువులకు ఫుల్‌స్టాప్ పెట్టారు. అందులో 16.88 శాతం ఆడపిల్లలు సెకండరీ విద్యకు నోచుకోలేదు. ఈ గణాంకాలను గడిచిపోయిన కాలంతో పోలుస్తూ మెరుగుపడ్డాయని ప్రభుత్వాలు జబ్బలు చరుచుకుంటున్నాయే తప్ప, బాలికల విద్యావకాశాలు మెరుగు పడకపోవడానికి వాస్తవ కారణాలను గుర్తించేందుకు మాత్రం సిద్ధపడడం లేదు. అంతే కాకుండా కొత్తగా ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం, బడ్జెట్లో విద్యా శాఖ కేటాయింపులలో పెట్టిన కోతలు ఉన్న పరిస్థితులను మరింత దిగజార్చే విధంగా ఉంది.

**బాలికల అక్రమ రవాణా**

బాలికలను పట్టి పీడిస్తున్న మరో పెద్ద సమస్య ట్రాఫికింగ్. 2019 గణాంకాల ప్రకారం, మన దేశంలో అక్రమ రవాణా అయిన పిల్లల్లో 40.22 శాతం ఆడపిల్లలే. అయితే ప్రస్తుత కరోనా కాలంలో ఈ లెక్కలు మరింత ఆందోళనకరంగా మారాయని మరో సర్వేలో తేలింది. ఈ కాలంలో ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా పతనమయ్యాయి. ఈ క్రమంలో అత్యధికంగా బాధింపబడింది పిల్లలే అని ఈ సర్వేలో తేలింది. ఇలాంటి సమయంలోనే అక్రమ రవాణాదారులు కుటుంబ సభ్యులకు ఉద్యోగాలనో, డబ్బునో ఎరగా చూయించి పిల్లలని కాజేస్తారు. ఈ లాక్‌డౌన్ కాలంలోనే ఒక 11 రోజుల వ్యవధిలో గవర్నమెంట్ హెల్ప్ లైన్ కు 92,000 కేసులు పిల్లల మీద జరిగిన వివిధ దాడులపై రిజిస్టర్ అయ్యాయి. అంటే, మన భావి పౌరులు ఎలాంటి పరిస్థితుల్లో ఎదుగుతున్నారో మనం అర్థం చేసుకోవాలి.

**పెరిగిపోతున్న లైంగిక దోపిడీ, మానసిక వేధింపులు**

అక్రమ రవాణా కాబడిన పిల్లలలో ఎక్కువ శాతం లైంగిక దోపిడీకి గురయ్యేవారే. వీరిని మన దేశంలో కానీ లేదా మన చుట్టుపక్కల దేశాలకు కానీ తరలించి ఇటువంటి చర్యలకు పాల్పడుతుంటారు. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) గణాంకాల ప్రకారం మన దేశంలో ప్రతి రోజూ 109 మంది పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. పోక్సో చట్టం కింద నమోదైన ఈ కేసుల సంఖ్య 2017లో కన్నా 2018 లో 22 శాతం పెరిగాయంటే ఎంతటి అభద్రత మధ్య మన పిల్లలు జీవిస్తున్నారో గ్రహించవచ్చు. 2018లో మొత్తం 21,605 మంది పిల్లలపై అత్యాచారం జరిగినట్టు కేసులు నమోదు కాగా, అందులో 21,401 మంది ఆడపిల్లలు, 204 మంది మగపిల్లలని ఈ డేటాలో తెలిపారు. 2018లో మొత్తం 67,134 మంది పిల్లలు తప్పిపోయారని కేసులు నమోదైతే అందులో 47,191 మంది ఆడపిల్లలే ఉండటం మరింత ఆందోళన కలిగించే విషయం. అంతేకాక శరణాలయాల్లో ఉండే ఆడపిల్లలు, మహిళల మీద లైంగిక వేధింపుల కేసులు 2018లో 30 శాతం పెరిగాయి. ఇవన్నీ చూస్తుంటే మన దేశంలో ఆడపిల్లలు మహిళలు ఎంతటి అభద్రతల మధ్య పెరుగుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

**అత్యాచారాలు - పైశాచిక రాజకీయాలు**

ఆడపిల్లలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులే భక్షకులుగా మారుతుంటే, ఇక ఆడపిల్లలు తమ గోడును ఎక్కడ వెళ్ళగక్కాలి? అత్యాచారాలను అత్యాచారాలుగా చూడాలి తప్ప రాజకీయం చెయ్యకూడదన్న దేశ ప్రధాని, తన పార్టీలో ఉన్న నాయకత్వం అత్యాచార నిందితులను కాపాడటానికి ఎన్ని ప్రయత్నాలు చేసిందో మరువలేం! కథువా లో అత్యాచారానికి గురయిన అసిఫా నిందితులను కాపాడటానికి అక్కడి బిజెపి నాయకులు ఎంతలా ప్రయత్నించా రో చూశాం. ఉన్నావ్ ఘటనలో 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన అక్కడి బిజెపి ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ ఎంత ప్రజా వ్యతిరేకతకు గురైతే ఆ పార్టీ నుండి బహిష్కరించారో కదా. మన ప్రభుత్వాలు అత్యాచార నిందితులను ఎన్‌కౌంటర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నాయి తప్ప న్యాయబద్ధమైన మార్గం చూపకపోవడంతో చైత్ర లాంటి (ఆరేళ్ళ సింగరేణి కాలనీ అత్యాచార బాధితురాలు) ఎంతోమంది అమాయక పిల్లలు అసువులు బాస్తున్నారు.

**బడ్జెట్‌లో కోతలు**

ఇన్ని సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్న బాలికలకు ఊరట ఇవ్వకపోగా వారి కోసం కేటాయించే బడ్జెట్లో కోత వేయడం మరింత ఆందోళన కలిగించే విషయం. మన దేశంలో మొత్తం జనాభాలో 42 శాతంగా ఉన్న పిల్లలకు 2019-20 లో 2.99 శాతం అంటే రూ. 80,440 కోట్లు కేటాయించగా...2020-21లో 3.17 శాతం అంటే రూ. 96,040 కోట్లు కేటాయించారు. ఇక 2021-22 ఆర్థిక సంవత్సరంలో దీనిని మరింత కుదించి 2.46 శాతం బడ్జెట్ మాత్రమే చిన్నారుల కోసం కేటాయించారు. మరోపక్క ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యా శాఖ కేటాయింపులను రూ. 59,370 కోట్ల నుండి రూ. 53,600 కోట్లకు కుదించారు. పిల్లల రక్షణకు కేటాయించే బడ్జెట్లో 40 శాతం కోత విధించారు. అంటే క్రితం సంవత్సరం రూ. 1500 కోట్లు కేటాయించగా ఈ సంవత్సర బడ్జెట్లో కేవలం రూ. 900 కోట్లు మాత్రమే పిల్లల రక్షణకు కేటాయించారు. ఈ రకంగా కోతలు విధించే నేతలు...వున్న కాస్త బడ్జెట్‌ని కూడా ఎంత వరకు సక్రమంగా ఖర్చు చేస్తారన్నది ఒక ప్రశ్న. అందులో ఎంత భాగం ఆడపిల్లల అభ్యున్నతికి వినియోగిస్తారన్నది మరో పెద్ద ప్రశ్న. అంతే కాదు. ఈ సారి బడ్జెట్లో మహిళలు, పిల్లల పౌష్టికాహారంపై కేటాయింపులను 27 శాతం కుదించారు. ఈ విధంగా కేటాయింపులను తగ్గించుకుంటూ పోతే మరింతగా సంకట స్థితిలోకి నెట్టబడతారు. బడ్జెట్‌ని సరిపడా కేటాయించడం, దానిని సక్రమంగా వినియోగించడం చేస్తే ఈ సమస్యలు పూర్తిగా పరిష్కారం కాకపోయినా కొంతవరకైనా మెరుగవ్వవచ్చు. అందుకుగాను ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాల్సి వుంటుంది.

# సంగీతమే ఊపిరిగా...

ఆయన కేవలం నాదస్వర విద్వాంసుడే కాదు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. మారుమూల జన్మించి, సంగీతాన్నే దైవంగా భావించి, చివరివరకు సంగీత ప్రపంచంలోనే జీవించా రాయన. ఎన్ని సత్కారాలు అందుకున్నా, సామాన్య జీవితాన్ని గడిపారు. ఆయనే 'పద్మశ్రీ' పురస్కారం వచ్చిన షేక్ హసన్ సాహెబ్. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గంపల గూడెం మండలం గోసవీడులో 1928 జనవరి 1న మీరా సాహెబ్, హసన్ బీ దంపతులకు చివరి సంతానంగా ఆయన జన్మించారు. ఎనిమిదవ ఏట నుంచే సంగీత సాధన ప్రారంభించారు. 14వ ఏటే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేసి జైలు పాలయ్యారు.క జైలులో కూడా గీతాలాపన చేసేవారు. ఆయన స్వర మాధుర్యాన్ని అధికారులు మెచ్చుకొని జైలు నుంచి విడుదల చేశారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ప్రముఖ సంగీత విద్వాంసుడు చిన మౌలా సాహెబ్ వద్ద వాద్య సంగీతాన్ని, ప్రముఖ గాయకుడు బాల మురళీకృష్ణ తండ్రి పట్టాభిరామయ్య వద్ద గాత్రం నేర్చుకున్నారు. 1950 నుండి 1996 వరకు భద్రాచలం రామాలయంలో ఆస్థాన విద్వాంసుడిగా పనిచేశారు. 1983లో తిరుమల తిరుపతి దేవస్థానంలోనూ నాదస్వరం వినిపించారు. స్వయంగా విద్వాంసుడే కాక ఎంతోమందికి నాద స్వరంలో శిక్షణనిచ్చారు. హిందూ, ముస్లింల ఐక్యత కోసం కృషి చేశారు. రాముడు, అల్లా ఒక్కరేనని ఎప్పుడూ చెబుతుండేవారు. తీవ్ర అనారోగ్యంతో 2021 జూన్ 23న తిరువూరులో తుదిశ్వాస విడిచారు. కేంద్రప్రభుత్వం ఇటీవలే ఆయనకు మరణానంతరం 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించింది. మంచి మాటే ప్రతి మనిషికి ఆభరణమని, ఇచ్చిన మాట



తప్పడం అంటే ఆ మనిషి మరణించడంతో సమానమని ఆయన ఎప్పుడూ చెబుతుండేవారు. ఆయన ధన్యజీవి.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



కొడిమ్యాల, డిసెంబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలానికి చెందిన 15 మందికి 05,79,500 రూపాయల విలువ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పంపిణీ చేశారు.ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు.పార్టీలకు అతీతంగా బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

## రక్షణ గిరి పుణ్యక్షేత్ర తిరునాళ్లు ప్రారంభం



ఎర్రుపాలెం జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం లోని అయ్యావారిగూడెం గ్రామంలో లో ప్రముఖ క్రైస్తవ పుణ్యక్షేత్రం రక్షణ గిరి తిరునాళ్లు రేపే ప్రారంభం అవుతున్నట్లు డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ సూరేపల్లి ఐజాక్ తెలిపారు. కరోనా నిబంధనలు పాటిస్తూ భక్తులందరూ ప్రశాంతంగా దేవుణ్ణి పూజించుటకు అన్ని జాగ్రత్తలు తీసుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం పీఠాధిపతులు మైపాన్ పాల్ పతాకావిష్కరణ తో ప్రారంభించి, నూతనంగా భక్తుల కొరకు నిర్మించిన మంచినీటి సౌకర్య, స్నాన వాటికలను బిషప్ ఆశీర్వదిస్తారని డైరెక్టర్ తెలిపారు. భక్తులు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో పుణ్యక్షేత్రాన్ని దర్శించి దేవుని ఆశీస్సులు పొందు కోవాలని కోరారు. ఈ సందర్భంగా మంగళ బుధవారాల్లో బైబిల్ నాటకం గ్రూప్ డాన్స్ పోటీలు మేరీ మాత తేరు ఊరేగింపు జరుగుతుందని, చివరి రోజు గురువారం కొండపై అనేకమంది అభిషేకించబడిన క్రైస్తవ గురువులతో భక్తుల కొరకు మరియు దేశ క్షేమాభివృద్ధి కొరకు దివ్య పూజ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఫాదర్ ఐజక్ సూరేపల్లి తెలిపారు.

## ప్రయాణం సంఘం ఆధ్వర్యంలోఖమ్మం జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ పి. సోలోమన్ కి వినతి పత్రం



మధిర జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి : ఖమ్మం జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ పి. సోలోమన్ కి, మరియు మధిర డిపో మేనేజర్ ని ఖమ్మం లో కలిసి మధిర పట్టణ ఆర్టీసీ ప్రయాణికుల ఇబ్బందులను వివరిస్తూ, కొన్ని ప్రాంతాలకు బస్సులు లేక పడే పాట్లను గురించి పూర్తిగా వారితో సంభాషణ చేయడం జరిగినది. కరోనా కష్టకాలంలో రైళ్లను రద్దు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణాన్ని సొంతంగా ఏర్పాటు చేసుకోవటం ఆర్థిక భారంతో కూడుకున్నదని అందువలన బస్సులను సంబంధిత అధికారుల పర్మిషన్ తో అవసరమగు చోట్ల బస్సులను తిప్ప వలసినదిగా మధిర పట్టణ ప్రజల తరఫున కోరడం జరిగినది. ఈ కార్యక్రమమును యునైటెడ్ ఫోరం ఫర్ రైట్ టూ ఇన్ఫర్మేషన్ క్యాంపైన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మరియు మధిర మండల అధ్యక్షుడు మహంకాళి వెంకట శ్రీనివాసరావు , మధిర పట్టణ రైలు, బస్సు ప్రయాణికుల సంఘం జాయింట్ సెక్రెటరీ కుంచం కృష్ణారావు గార్లు పాల్గొన్నారు.మేడారం జాతర అయిన తరువాత సమస్యలను పరిశీలిస్తామని అధికారులు చెప్పటం జరిగినదియూ ఫ్ ఆర్ టి ఐ క్యాంపెయిన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు మధిర మండలం అధ్యక్షుడు మహంకాళి వెంకట శ్రీనివాసరావు మరియు రైలు, బస్సు ప్రయాణికుల సంఘం జాయింట్ సెక్రటరీ కుంచం కృష్ణారావు

## మడుపల్లి గ్రామంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన



మధిర జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి :టీపీసీసీ అధ్యక్షుడు లిరేవంత్ రెడ్డిలి మధిర శ్యాసన సభ్యులు లిమల్లు భట్టివిక్రమార్కలి ఆదేశం తో ఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లివేమిరెడ్డి శ్రీనివాసరెడ్డిలి, మధిర మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ లిపెంద్ర అంజయ్యలి ఆధ్వర్యంలో బూత్ కమిటీ ఇంచార్జి లిమల్లవరపు అప్పారావులి ద్వారా ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందివేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలి మాట్లాడుతూ మడుపల్లి గ్రామం లో చేలో పని చేస్తున్న మహిళలు కూడా ఆనందంగా పిలిచి సభ్యత్వం తీసుకోవటం రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఇదే నిదర్శనం అన్నారు.లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన %తీం% ప్రభుత్వం ఇపుడు ఆ మాట మరిచి పోయింది అన్నారు.. మడుపల్లి గ్రామం లో చురుకుగా సభ్యత్వ నమోదు అవుతుంది అన్నారు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి, మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధనికుమార్లి,మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మధిర పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్,లి వీర స్వామి మొదలగువారు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**



జగిత్యాల, జనవరి, 31 ( ప్రజాపాలన ప్రతినిధి): మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలను ఇంకా బలోపేతం చేస్తామని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టియుటిఎస్ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్వార్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 7289.54 కోట్లతో రాష్ట్రంలోని మొత్తం 26 వేల ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా బలోపేతానికి పూనుకుందని అన్నారు. ప్రభుత్వం మరియు సమాజ సహకారంతో పూర్తిస్థాయిలో సకల సదుపాయాలు, వసతులు కల్పించనున్నట్లు, అన్ని పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సంధర్భంగా ఎస్ టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్ మాట్లాడుతూ జీవో 317 అమలులో జరిగిన లోటుపాట్లను సవరించాలని, ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని, వేసవి సెలవుల్లో బదిలీలు పదోన్నతులు చేపట్టాలని,ప్రతి పాఠశాలలో స్కావెంజర్స్ నియమించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలు ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని, విద్యాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజీ భూమయ్య ,రాష్ట్ర కార్యదర్శి కచ్చు రాజన్న , జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్ వివిధ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా బాధ్యులు, రత్నాకర్, కిరణ్, శివరామకృష్ణ , వెంకటేష్, రాజేశ్వర్, కృష్ణ , రాజ్ కిరణ్, రవీందర్, దశరథ రెడ్డి, నంద్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇవ్వకుంటే టి. ఆర్. యస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి నిరుద్యోగ యువత సిద్ధం కావాలి




వైరా(31):నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్లు,నిరుద్యోగ భృతిని ఇవ్వకుంటే వచ్చే ఎన్నికలలో టి.ఆర్.యస్,కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి నిరుద్యోగ యువత సిద్ధంగా కావాలని డి. వై. యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలువునిచ్చారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలని డి.వై. యఫ్.ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక వైరా మండల తహశీల్దార్ గారికి డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ అరుణ గారికి విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుంటే కేసీఆర్,టి. ఆర్. యస్ ప్రభుత్వం మాత్రం నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ కి మద్యం టెండర్లు,కాంట్రాక్టర్ల కమీషన్ల మీద ఉన్న దృష్టి ఉద్యోగాల నోటిఫికేషన్ల మీద లేదని,నిరుద్యోగ భృతిని రూ,3016 ఇస్తామని ప్రకటించి ఇవ్వకపోవడం దారుణమని ఆయన అన్నారు.నిరుద్యోగులు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని,ఉద్యోగాల కోసం ప్రభుత్వాలపై పోరాడి సాధించుకోవాలని తెలిపారు.వెంటనే టి. ఆర్. యస్ ప్రభుత్వం,కేసీఆర్ స్పందించి పి.ఆర్. సి ప్రకటించిన ఖాళీగా 1,96,136 ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతిని అమలు చేయాలని,ఆత్మహత్యలకు పాల్పడిన నిరుద్యోగుల కుటుంబాలకు రూ, పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని,టి. ఆర్. యస్ ప్రభుత్వాన్ని,కేసీఆర్ ని గద్దె దించేందుకు నిరుద్యోగులు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి. వై. యఫ్. ఐ వైరా పట్టణ కార్యదర్శి షేక్.నాగుర్ పాషా,రూరల్ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి లు పాల్గొన్నారు.

## గిరిజన హామీలు సత్వరమే పూర్తి చేయాలి,గిరిజన బంధు వెంటనే ఇవ్వాలి

**లంబాడి హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు రమేష్ నాయక్**




బోనకల్, జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో చేపట్టిన ధర్నా- ర్యాలీ కార్యక్రమానికి బయలుదేరుతున్న ఎల్ హెచ్ పి ఎస్ బోనకల్ మండలం నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ మండల ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలపడానికి బయలుదేరుతున్న మా కార్యకర్తలను, నాయకులను అడ్డుకోవడం, అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి, అప్రజాస్వామిక చర్యలకు సాక్ష్యమని మండిపడ్డారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఏరియాలోని జీవో నెంబర్ 3 ను యధావిధిగా కొనసాగించాలని, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని, ఎస్టీ రిజర్వేషన్ 3 శాతం నుండి 12 శాతానికి పెంచాలని, గిరిజన బంధు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు వేణుగోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి నాగ ప్రవీణ్ నాయక్, ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉదయ్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కు రైతుల సంక్షేమమే ముఖ్యం



వెల్గ టూర్, జనవరి 31(ప్రజాపాలన ప్రతినిధి): మండలం గుల్లకోట లో 1258000 రూపాయలతో అభివృద్ధి పనులు, భూమిపూజ తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ తో కలిసి సోమవారం రోజు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కె.సి.ఆర్ రైతుల సంక్షేమమే ముఖ్యమని ఇందు కోసం రైతుబంధు, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, రైతు భీమా వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత కే.సీ.ఆర్ కు దక్కుతుందని మంత్రి పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను నట్టేట ముంచింది మంత్రి అన్నారు. జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత పల్లె ప్రగతి ప్రోగ్రాము ద్వారా తడి పొడి చెత్త వేరు చేసి మురుగునీటి కాల్వల ఎప్పటికప్పుడు శుభ్రపరచి పల్లె ప్రకృతి వనం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి ఎంతో దోహదం చేసిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మీ లింగయ్య, జెడ్ పి టి సి బి సుధారాణి రామస్వామి, సహకార సంఘం అధ్యక్షులు గూడా రామ్ రెడ్డి, ఏలేటి కృష్ణా రెడ్డి, సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్,రౌతు సమనవ్య అధ్యక్షులు చుక్కా శంకర్రావు, ఎంపీటీసీ శ్రీజ మల్లేశం,తె.రా.స అధ్యక్షులు మంల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్,కర్యాదర్శి జుపాక కుమార్,లచ్చిరెడ్డ,గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్,బాల్ సాని రవీ, యువత అధ్యక్షులు బిడారి తిరుపతి,కొటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరె నారాయణరావు, పత్తి పాక వెంకటేష్, రంగు తిరుపతి గౌడ్, డాక్టర్ జగదీష్,పడిదం బుచ్చమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓలోని వివిధ శాఖల ఆకస్మిక తనిఖీ

**జిల్లా ఎస్ పి ఎన్.కోటిరెడ్డి ఐపిఎస్**




వికారాబాద్ బ్యూరో 31 జనవరి ప్రజాపాలన : డిపిఓలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశామని జిల్లా ఎస్ పి ఎన్.కోటిరెడ్డి ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ డిపిఓ కార్యాలయాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డిపిఓ లో పని చేస్తున్న ఉద్యోగులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పని విషయంలో ఎలాంటి పెండింగ్ పెట్టుకోకూడదని జిల్లా ఎస్పి తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రేఖానాయక్



జన్నారం రూరల్ జనవరి 31 ప్రజాపాలన:- మండల కేంద్రం లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే రేఖనాయక్ సీఎం సహాయ నిధి చెక్కులను రోటిగూడ, తపాలాపుర్, జన్నారం, ధర్మారం, కవ్వాల్ గ్రామాలలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమవారం మాట్లాడుతూ పోనాకల్ గ్రామ పంచాయతీలోని చింతగుడ గ్రామ పంచాయతీలోని పలు గ్రామాల సీసీ రోడ్డు ప్రారంభానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోట్లా రాజేష్, పోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, పిఎసిఎస్ చైర్మన్ శీలం రమేష్, ఎంపిపి మదాడి సరోజన,వైస్ ఎంపిపి వినయ్, భరత్ కుమార్, రాగుల శంకర్,

## బోడుప్పల్లో కేటీఆర్ పర్యటన గురించి మంత్రి మల్లారెడ్డితో మేయర్ కార్పొరేటర్లు సమావేశం



మేడిపల్లి, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ నగర పాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి మరియు కార్పొరేటర్లు సోమవారం రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు చామకూర మల్లారెడ్డిని కలిసి వచ్చేనెల ఫిబ్రవరి 2వ తేదీన బోడుప్పల్లో మున్సిపల్ శాఖామాత్యులు కేటీఆర్ పర్యటన గురించి చర్చించారు. నాళా పనుల శంకుస్థాపనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సంధర్బంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి మంత్రి మల్లారెడ్డికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సీసా వెంకటేష్,సుమన్ భూక్య చీరాల నర్సింహ మరియు సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్,కాటపల్లి రామచంద్ర రెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్,పూలకండ్ల జంగారెడ్డి,గుర్రాల వెంకటేష్ యాదవ్ ,జక్కల రాములు మరియు మేడ్చల్ యువజన నాయకుడు మరియు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఆర్టిసి డిపోలో విషాదం డీ.ఐ పిప్పోజి వేణు గుండెపోటుతో అకాల మరణం



కోరుట్ల, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) :కోరుట్ల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న పిప్పోజి వేణు వయస్సు 42 గుండెపోటుతో మరణించగా డిపో అధికారులు డ్రైవర్లు కండక్టర్లు తోటి సిబ్బంది కన్నీటి పర్యంతమయ్యారు పూర్తి వివరాల్లోకి వెళితే సోమవారం ఉదయం 5 గంటలకు రోజు వారి లాగే విధుల్లోకి వచ్చిన వేణు తన పని తాను చేసుకునే సమయంలో చాతిలో నొప్పి వస్తుందని మామూలు నొప్పి కావచ్చు అని ఎవరికీ చెప్పకుండా హాస్పిటల్ కి వెళ్లిన వేణు అక్కడే గుండెపోటు వచ్చి అక్కడికక్కడే చనిపోయాడు. వేణు చదువు పరంగా ఎం.ఏ.అలాగే ఇతర ఇతర కోర్సుల్లో మంచి పట్టు ఉంది అలాగే ఓ మంచి ఆర్టిస్టు కూడా వృత్తిపరంగా డ్రైవర్ కావడంతో కోరుట్ల ఆర్ టి సి డిపో లో విధుల్లో చేరారు దాదాపుగా 12 సంవత్సరాలుగా కోరుట్ల లో విధులు నిర్వహిస్తున్నారు వేణు మొదటగా ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా విధుల్లో చేరి తనదైన రీతిలో విధులు నిర్వహిస్తూ పై అధికారుల దృష్టిని ఆకర్షించడంతో వేణుకు కోరుట్ల డిపో లో ఎస్.డి.ఐ.గా విధులు నిర్వహించడానికి అవకాశం ఇచ్చారు తనదైన రీతిలో డ్రైవర్ లకు సిబ్బందికి శిక్షణనిస్తూ మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి. పిప్పోజి వేణు .డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి పనిలో ముందుండే వ్యక్తి మా కుటుంబ సభ్యుల్లో ఒకరిని కోల్పోయిన దానికంటే ఎక్కువ బాధగా ఉంది అని అన్నారు వేణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపారు.

## స్కాలర్ షిప్స్ దరఖాస్తు తేదీని పోడిగించాలి

**ఎస్.ఎఫ్.ఐ.జిల్లా కార్యదర్శి దుంప రంజిత్ కుమార్ డిమాండ్**



మంచిర్యాల టౌన్,జనవరి31, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదిని పోడిగించాలని మంచిర్యాల జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తుందని ఈ సంధ్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అన్ని రకాల సెట్స్ కౌన్సెలింగ్ పూర్తి చేసుకోని విద్యార్థులు యూనివర్శిటీలు,కాలేజీలో చేరుతున్నారని ఇప్పటి వరకు 9 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేశారని ఇంకా మూడున్నర లక్షల మంది దరఖాస్తు చేసుకోవాలని వారి కోసం తక్షణమే గడువు తేదీని పెంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు లేని పక్షంలో పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారు తెలిపారు.

## బంగారం వ్యాపారం పారదర్శకం చేసేందుకు పన్నులు తగ్గించండి

**కేంద్రానికి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ ఎంపి.అహమ్మద్ విజ్ఞప్తి**



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బంగారం అక్రమ రవాణాను నియంత్రించేందుకు, ఆభరణాల వ్యాపారాన్ని మరింత పారదర్శకం చేసేందుకు రాబోయే కేంద్ర బడ్జెట్లో బంగారంపై దిగుమతి సుంకాన్ని తగ్గించే అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి పరిశీలించాలని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ ఎంపి అహమ్మద్ విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్తంగా బంగారం స్మగ్లింగ్ కార్యకలాపాలు పెరగడానికి అధిక దిగుమతి సుంకం ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. 7.5 శాతం కస్టమ్స్ డ్యూటీతో కలిసి బంగారం దిగుమతులపై మొత్తం సుంకం 10.75 శాతం ఉందన్నారు. ఈ కారణంగా బంగారం స్మగ్లింగ్ లాభదాయకమైన వ్యాపారంగా మారిందన్నారు. బంగారంపై దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో పాటు, బంగారంపై విధించే అన్ని రకాల సుంకాలను కూడా ఆర్థిక మంత్రి తొలగించాలన్నారు. దిగుమతి సుంకం, జి.ఎస్.టి రేట్లను తగ్గించడం, హాల్ మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్(హెచ్.యూ.ఐ.డి) తప్పనిసరి చేయడం, వ్యాపారంలో పారదర్శకత, 100 శాతం పన్ను సమ్మతిని నిర్ధారించడం ద్వారా దేశీయ మార్కెట్లో ప్రభుత్వం తీవ్రమైన మార్పులను తీసుకురాగలదన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోద మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


# సహకార సంఘాలను బలోపేతం చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 31 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా లోని ప్రాథమిక సహకార సంఘాలలో మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలనే జడ్పిటిసి, అరిగెల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాథమిక సహాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, ముందుగా ఇటీవల నూతనంగా సహకార సంఘం "జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన అలీ బిన్ అహ్మద్" అందరిని కలుపు కుంటూ అంచె లంచెలుగా ఎదుగుతూ ఒక ఉన్నత స్థానంలో నిలిచారని కొనియాడారు.ప్రతి ఒక్కరిని సమన్యాయం చేసుకుంటూ మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రాథమిక సంఘాల అభివృద్ధి చేసి మంచి గుర్తింపు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను నా వంతుగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని, తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రహ్లాద్, కో ఆప్షన్ సభ్యుడు అమన్,,పాలకవర్గం డైరెక్టర్లు దేవన్న, రాము,మురళి, మైనార్టీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రేకులపల్లిలో పౌరహక్కుల దినోత్సవం...



బీరుపూర్, జనవరి 31(ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ రేకులపెల్లి గ్రామంలో ఎస్సి కాలనీలో సివిల్ రైట్స్ పౌరహక్కుల గురించి వివరించారు. ఎవరైన కులం పేరుతో ద్వేషించిన కించపరిచిన చెడు వ్యాఖ్యలు మాట్లాడిన వారి మీద చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు హెచ్చరించారు. బీరుపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గిరిబాబు మాట్లాడుతూ లోన్లు బీమా సౌకర్యాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల లక్ష్మిఅశోక్ ఎంపిడివో మల్లారెడ్డి శ్రీనివాస్ వీఆర్వో రవీందర్ భౌతూ స్వామి మల్లీశ్వరి ఎలగందుల అనిల్ కుమార్ లింగం గంగయ్య రాజలింగ%శీ% భూమయ్య శంకర్ నర్సయ్య దుబ్బాయ్య రాజు సల్మాన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ,సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సారంగాపూర్, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలానికి చెందిన లబ్దిదారులకు ఇంటింటికీ బైక్ పై వెళుతూ స్వయంగా కళ్యాణలక్ష్మి సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీస్తూ చెక్కులను స్వయంగా లబ్దిదారుల చెంతకు వెళ్లి పంపిణీ చేయటంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ పార్టీ ప్రెసిడెంట్ గుర్రాల రాజేందర్ రెడ్డి ప్యాక్స్ ఛైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బోడుప్పల్ 21వ డివిజన్లో రూ 35 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



వేడివల్లి, జనవరి31 ((ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సాయి భవాని నగర్ కాలనీలో రూ 30 లక్షలతో మరియు ఈస్ట్ బాలాజీ హిల్స్ ఫేజ్ 1లోరూ 5 లక్షల వ్యయంతో అండర్ డ్రైనేజ్ పనులకు స్థానిక కార్పొరేటర్ సుమన్ భూక్యతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ సుమన్ భూక్య మాట్లాడుతూ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీళ్లు, వీధిలైట్లు వంటి సమస్యలను పరిష్కరిస్తూ, డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఈ కురుమయ్య, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, గుర్రాల వెంకటేష్ యాదవ్, బ్యాంక్ డైరెక్టర్ జడిగా రమేష్ యాదవ్, డివిజన్ టీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ వెలుగొండయ్యా, నాయకులు నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాములు గౌడ్, యాదిరెడ్డి, ఉపేందర్రెడ్డి, వార్డు ఆఫీసర్ షాన్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాలనీల అసోసియేషన్ సభ్యులు సూర్యనారాయణ, సూరిబాబు, సురేష్, రవీందర్ గౌడ్, కృష్ణమాచారీ, పురుషోత్తం రెడ్డి, అనిల్ రెడ్డి, అంజి రెడ్డి, ఆంజనేయులు రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్, పరశురాములు తామస్,బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ మండలం లో కోటి రూపాయల సిమెంట్ రోడ్లకు శంఖుస్థాపన చేసిన శాసనసభ్యులు



హైదరాబాద్ 31 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: సిర్గాపూర్ మండలం లో కోటి రూపాయల సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 7 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్ల పనులు మంజూరైన సంగతి తెలిసిందే. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్డు పనులు 2021-22 సంవత్సరంకు 133 సిమెంట్ రోడ్ల పనులకు గాను 7 కోట్ల రూపాయలు నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మంజూరీ చేసినారు. మారుమూల గ్రామాల్లో పక్కా రోడ్లను తయారు చేయాలనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరం లో సిమెంట్ రోడ్ల ను మంజూరు చేసినది. సిమెంట్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని స్థానిక నాయకులకు మరియు అధికారులకు శాసనసభ్యులు సూచించారు. ఇందులో భాగంగా సోమవారం నాడు శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సిర్గాపూర్ మండలం లోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల పనులను కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. కద్పుల్, ఖాజాపూర్, పోచాపూర్, గోసాయిపల్లి, బొక్కాస్ గాం, అంతర్ గాం, ముబారఖ్ పూర్, గరిడే గాం , సుల్తానాబాద్ తదితర గ్రామాల్లో సిమెంట్ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, జిల్లా ప్రాయోజిత సభ్యుడు, మండల ప్రాయోజిత సభ్యులు, స్థానిక సర్పంచ్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు. నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద అధికంగా సిమెంట్ రోడ్ల పనులను మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి కి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు.

## నర్సరీలో మొక్కలను పరిశీలించిన మండల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి



రాయికల్,జనవరి 31 (ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో నర్సరీ లో పెంచుతున్న మొక్కలను రాయికల్ ఎం.పి.డి.ఓ గంగుల సంతోష్ కుమార్ పరిశీలించారు. ఆయన వెంట వీరాపూర్ గ్రామ సర్పంచ్ నీలి చిన్నమల్లయ్య, కారోబార్ ప్రశాంత్, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రారం కాంగ్రెస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు గులాబీ గూటికి



వికారాబాద్ బ్యూరో 31 జనవరి ప్రజాపాలన : టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజోపహిత సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆకర్షితులవుతున్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధారూర్ మండల రైతుబంధు అధ్యక్షుడు రుద్రారం వెంకటయ్య ముదిరాజ్ సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షులు గొల్ల శంకరయ్య, ఉపాధ్యక్షుడు పోచయ్యలకు టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నియమాలను ఉల్లంఘించకుండా పనిచేయాలని సూచించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పూసగుచ్చినట్లు వివరంగా ప్రజలకు తెలియజేయాలని హితవు పలికారు. పార్టీ ప్రతిష్ఠ కొరకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో విద్రోహ దినం నిరసన



ఇబ్రహీంపట్నం జనవరి తేది 31 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలం అంబేద్కర్ చౌరస్తా విగ్రహం దగ్గర ప్లకార్డులతో ఈరోజు జనవరి 31న విద్రోహ దినం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు మండల, మున్సిపల్ కన్వీనర్లు. బుగ్గరాములు, సిహెచ్. ఎల్లేశ మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని వహించడం పై జనవరి 31న దేశవ్యాప్తంగా విద్రోహదినం జరపాలని రైతు. కార్మిక. కర్షక. విద్యార్థులు. మేధావులు. కలిసి పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా గండిపేట మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తూ ఉద్యమంలో రైతులపై బనాయించిన కేసులను వెంటనే ఎత్తి వేయాలి. లఖింపూర్ ఖేరి హత్యాకాండ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి.రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఆ పోరాటంలో వీరమరణం పొందిన రైతు అమరుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అమనగ%శీ%టి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగయ్య, సీఐటీయూ నాయకులు యాదగిరి, సి హెచ్ నరసింహ, జంగయ్య, షేప్పివున్నిసా, యాదయ్య వీరేశం, జగన్ చరణ్, తరుణ్, శ్రీకాంత్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రతి తరగతి గదులను తప్పనిసరిగా శానిటేషన్ చేయాలి: ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.శివకుమార్



ఇబ్రహీంపట్నం జనవరి తేది 31 ప్రజాపాలన ప్రతినిధి :రేపటినుండి పున: ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలల్లో తప్పనిసరిగా ప్రతి తరగతి గదులను శానిటేషన్ చేయాలి. అదే విధంగా విద్యార్థులు తరగతి గదిలోకి ప్రవేశించేముందు షానిటైజర్ బాటిళ్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క విద్యార్థి చేతులు శుభ్రపరుచుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలియచేసారు. అంతేకాకుండా విద్యార్థులు భౌతిక దూరం పాటిస్తూ కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఇంటివద్ద మాస్కు ధరింపచేసి పాఠశాలకు పంపవలెనని అన్నారు. టాయిలెట్స్ వద్ద కూడా పరిశుభ్రతను పాటిస్తూ, మంచినీరు మరియు భోజనం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని వారు విద్యా సంస్థలకు తెలియజేశారు.

## మధిర మున్సిపాలిటీ లోతడి చెత్త పొడి చెత్త పై హెూం కంపోస్ట్ గురించి మెప్మా ఆర్పీ లకు అవగాహన సదస్సు



మధిర: జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి మధిరమున్సిపాలిటీ నందు సోమవారం నాడు మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2022లో భాగంగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మరియు కమిషనర్ రమాదేవి ఆధ్వర్యంలో యారో వేస్ట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ కంపెనీ వారు ఈ రోజు మెప్మా ఆర్పీ లకు తడి-పొడి చెత్త విభజనపై మరియు హానికర వ్యర్థాలు విభజన %ఓ% హెూమ్ కంపోస్టింగ్ అవగాహన కల్పించారు, అదేవిధముగా పట్టణంలోని అన్నీ సంఘాల సభ్యులకు కూడా అవగాహన తెలపాలని కమీషనర్ చైర్ పర్సన్ ఆర్పీ లకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్, చైర్ పర్సన్ , మున్సిపల్ ఏ ఈ నరేష్ రెడ్డి , యారో వేస్ట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ వారు, కౌన్సిలర్ లు మరియు మెప్మా ఆర్పీ లు పాల్గొన్నారు.

## మాస్ రాజా ఖిలాడీలో అనసూయ సర్ప్రైజ్






మాస్ మహారాజా రవితేజ క్రాక్ బ్లాక్ బస్టర్ తో మళ్లీ ట్రాక్ లోకి వచ్చేశారు. ఈ మూవీ అందించిన సక్సెస్ ఆనందంలో రెట్టించిన ఉత్సాహంతో వున్న రవితేజ ప్రస్తుతం వరుసగా ఐదారు చిత్రాల్ని లైన్ లో పెట్టేశారు. ఇందులో చాలా వరకు చిత్రాలు సెట్స్ పైకి వచ్చేశాయి. రమేష్వర్మ డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రవితేజ డ్యుయెల్ రోల్ లో నటించిన విషయం తెలిసిందే. ఇందులో మీనాక్షీ చౌదరి డింపుల్ హయాతీ హీరోయిన్ లుగా నటించారు. గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రల్లో రవితేజ నటించిన ఈ చిత్రం ద్వారా రవితేజ బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం కాబోతున్న విషయం తెలిసిందే.ప్రీ రిలీజ్ బిజినెస్ హిట్ టాపిక్ గా మారింది. ఫిబ్రవరి 11న వరల్డ్ వైడ్ గా విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రాన్ని ఉత్తరాదిలో పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతి లాల్ గడ రిలీజ్ చేస్తున్నారు. రవితేజ కెరీర్ లోనే అత్యంత భారీ స్థాయికి ఈ మూవీ థియేట్రికల్ హక్కులు అమ్ముడు పోవడం గమనార్హం. ఇది ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. రవితేజ కెరీర్లోనే ఈ స్థాయిలో థియేట్రికల్ హక్కుల రూపంలో భారీ మొత్తాన్ని దక్కించుకున్న సినిమాగా ఖిలాడీ రికార్డు సాధించింది.ఇదిలా వుంటే ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన అప్ డేట్ ఒకటి ఆకట్టుకుంటోంది.ఇందులో అనసూయ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఆమె క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా వుంటుందని ఈ పాత్ర కథకు చాలా కీలకంగా వుంటుందని చెబుతున్నారు. తాజాగా అనసూయకు సంబంధించిన మరో సర్ ప్రైజింగ్ న్యూస్ బయటికి వచ్చింది. అదేంటంటే ఇందులో ఆమె కూడా రవితేజ తరహాలో ద్విపాత్రాభినయం చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల బన్నీ నటించిన పుష్పలో సునీల్ వైఫ్ దాక్షాయణిగా ఊర మాస్ పాత్రలో కనిపించి షాకిచ్చిన అనసూయ ఖిలాడీలో నే సర్ ప్రైజింగ్ క్యారెక్టర్ లో కనిపించి షాకివ్వబోతోందని తెలిసింది. ఈ చిత్రంలో ద్విపాత్రాభినయంలో కనిపించబోతున్న అనసూయ ఓ పాత్రలో ట్రెడిషనల్ గా కట్టూ బొట్టుతో కనిపించబోతుండగా మరో పాత్రలో ఆల్ట్రా మోడ్రన్ గాళ్ గా కనిపించబోతోందట. ఈ రెండు పాత్రల్లోనూ అనసూయ తనదైన నటనని కనబరిచిందని ఈ కెండు పాత్రలు అనసూయకు మంచి పేరుని తెచ్చిపెడతాయని చెబుతున్నారు.

## ఆ కారణంగా వార్తల్లో నిలిచిన ప్రభాస్ "ఆదిపురుష్"




ప్రభాస్ హీరోగా పలు సినిమాలు చేస్తున్నాడు, అందులో ఒకటి ఆదిపురుష్. నిన్నటి నుంచి ఈ చిత్రానికి సంబంధించిన ఓ వీడియో క్లిప్ లీక్ వార్తల్లో నిలిచింది. క్లిప్‌లో, ప్రభాస్‌ను రాముడిగా చూపించారు. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇది ఆదిపురుష్ నుండి అని ధృవీకరించబడనప్పటికీ, అభిమానులు సంతోషిస్తున్నారు, ఆ వీడియో క్లిప్ కాస్తా సోషల్ మీడియా లో వైరల్ గా మారుతోంది. ద్వారా చిత్రీకరించబడిన యుద్ధం లాంటి సన్నివేశంలో ప్రభాస్ కనిపిస్తున్నాడు. ఆదిపురుష్‌ను ఎక్కువగా గ్రీన్ మ్యాట్‌పై చిత్రీకరించారు. ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కృతి సనన్ కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతానికి, ఈ లీక్ చిత్రాలు ముఖ్యాంశాలుగా మారాయి.

## క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా యంగ్ హీరో!



ఆది సాయికుమార్ కెరియర్ ఆరంభంలోనే యూత్ నుంచి మంచి మార్కులు కొట్టేశాడు. ఫైట్స్ పరంగా .. డాన్స్ పరంగా ప్రేక్షకులు ఆయనను హీరోగా అంగీకరించారు. అయితే ఆ తరువాత సరైన హిట్ పడకపోవ డంతో ఇబ్బంది పడుతూనే ఉన్నాడు. గ్యాప్ రాకుండా చూసుకుంటూ రేస్ లో నిలబడటానికి తన వంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. అయినా కాలం కలిసి రావడం లేదు. ఆయన మాత్రం పట్టువదలని విక్రమార్కుడు మాదిరిగా గట్టిగానే కృషి చేస్తున్నాడు. ఇటీవల వచ్చిన 'అతిథి దేవోభవ' కూడా పెద్దగా ప్రమోషన్స్ లేకుండా బరిలోకి దిగి దెబ్బతినేసింది. ఈ నేపథ్యంలో ఆయన తన తరువాత సినిమాలపై దృష్టి పెట్టాడు. ఆ జాబితాలో 'జంగిల్' .. 'కిరాతక' .. 'అమరన్' .. 'బ్లాక్' సినిమాలు కనిపిస్తున్నాయి. ఒక వైపున ఆ సినిమాలను ఒక్కొక్కటిగా కానిచ్చేస్తూనే మరో సినిమాను కూడా ఆయన లైన్లో పెట్టేశాడు. ఆ సినిమా పేరే .. 'సీఎస్ ఐ సనాతన్'. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్టు లుక్ మోషన్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. అజయ్ శ్రీనివాస్ నిర్మిస్తున్న ఈ సినిమాకి శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనీష్ సోలోమన్ ఈ సినిమాకి సంగీతాన్ని సమకూర్చుతున్నాడు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు.క్రైమ్ బ్యాక్ డ్రాప్ లో గ్రిప్పింగ్ థ్రిల్లర్ గా ఈ సినిమా రూపొందుతోంది. ఓ బిల్డింగ్ లో జరిగే హత్యతో ఈ కథ మొదలవుతుంది. ఈ క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ ఆదికి అప్పగించడం జరుగుతుంది. హత్య జరిగిన ప్రదేశంలో ఆయనకి తుపాకీ .. కత్తి .. కళ్లద్దాలు .. వాటిపై ఫింగర్ ప్రింట్స్ లభిస్తాయి. ఈ ఆధారాలతో ఆయన ఈ ఇన్వెస్టిగేషన్ ను ఎలా మొదలుపెట్టాడు? ఆ ప్రయత్నంలో ఆయన ఎలాంటి సంఘటనలను ఎదుర్కోవలసి వస్తుంది? చివరికి ఆయన ఈ కేసుకు సంబంధించిన చిక్కుముడులను ఎలా విప్పుతాడు? అనే అనూహ్యమైన మలుపులతో ఈ కథ నడుస్తుంది. ఆద్యంతం ఈ కథ ఆసక్తికరంగా నడుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా చాలా వరకూ చిత్రీకరణ జరుపుకుంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ జోడీగా మిషా నారంగ్ అలరించనుంది. గతంలో ఆమె సింహా కొడూరి జోడీగా 'తెల్లవారితే గురువారం' సినిమాలో చేసింది. అయితే ఆ సినిమా అంతగా ఆడకపోవడం వలన ఆమెకి అంతగా గుర్తింపు రాలేదు. ఆ తరువాత ఆమె చేస్తున్న సినిమా ఇదే. హీరో .. హీరోయిన్ తో పాటు దర్శక నిర్మాతల కెరియర్ కి కూడా ఈ సినిమా సక్సెస్ అత్యవసరమేనని చెప్పాలి. చూడాలి మరి ఈ సినిమా వాళ్ల కెరియర్ కి ఎంతవరకూ హెల్ప్ అవుతుందో!

## బాలీవుడ్ దర్శకులపై 'పుష్ప' నిర్మాత సంచలన వ్యాఖ్యలు..!

తెలుగు చిత్రాలకు ఇప్పుడు ఉత్తరాదిలో మంచి క్రేజ్ ఉంది. మన సినిమాలను హిందీలోకి డబ్బింగ్ చేసి యూట్యూబ్ లో రిలీజ్ చేస్తే మిలియన్ల కొలదీ వ్యూస్ రాబడుతుంటాయి. అందులో ఎక్కువ శాతం సినిమాలను గోల్డ్ మైన్స్ టెలిఫిల్మ్స్ కు చెందిన బాలీవుడ్ ప్రొడ్యూసర్ మనీష్ షా కొనుగోలు చేస్తుంటారు. ఇప్పుడు తాజాగా 'పుష్ప: ది రైజ్' సినిమాతో మనీష్ భారీ విజయాన్ని అందుకున్నారు.'పుష్ప' సినిమాకు సంబంధించిన హిందీ రైట్స్ తీసుకున్న గోల్డ్ మైన్స్ వారు ముందుగా యూట్యూబ్ లో విడుదల చేయాలని భావించారని వార్తలు వచ్చాయి. దీంతో ఈ సినిమా హిందీలో థియేటర్లలోకి వస్తుందో లేదో అనే కన్ఫ్యూజన్ అందరిలో నెలకొంది. అయితే అనేక పరిణామాల తర్వాత పుష్ప పార్ట్-1 థియేట్రికల్ రిలీజ్ అవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో నార్త్ ఆడియన్స్ ముందుకు వచ్చిన 'పుష్ప' మొదటి భాగం హిందీ వెర్షన్ అంచనాలకు మించి బాక్సాఫీస్ వద్ద వసూళ్ళు రాబట్టింది. కరోనా థర్డ్ వేవ్ - నైట్ కర్ఫ్యూల ప్రభావం మరియు 50% ఆక్యుపెన్సీ నిబంధనలను తట్టుకొని కూడా 100 కోట్ల మార్క్ ని అందుకుని సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో గోల్డ్ మైన్స్ మనీష్ షా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'పుష్ప' లాంటి సక్సెస్ ఫుల్ యాక్షన్ సినిమాని హిందీలో ఎందుకు తీయలేకపోతున్నారనే విషయం మీద మాట్లాడుతూ.. బాలీవుడ్ దర్శకులు యాక్షన్ సినిమాలు చేస్తారని ఆశించకూడదని.. ఎందుకంటే వాళ్ళు దానిని తక్కువ మార్కెట్ గా చూస్తుంటారని మనీష్ పేర్కొన్నాడు."మా దర్శకులు చాలా మంది ముంబైలోని అంధేరి మరియు బాంద్రా ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దేశం మొత్తం అంధేరి - బాంద్రా మధ్య నివసిస్తుందని.. అందరూ నెట్ ఫ్లిక్స్ మరియు అమెజాన్ లనే చూస్తారని ఎ ా ళ ్ ు ౢ భావిస్తున్నారు. వాళ్ళ నుంచి య ా క ్ ్ న్ సినిమాలను ఆశించకూడదు" అని మనీష్ షా అన్నారు.వాస్తవానికి ఈ మధ్య కాలంలో బాలీవుడ్ చిత్రాలను పరిశీలిస్తే ఏ ఒక్క సినిమా ఆశించిన స్థాయిలో థియేట్రికల్ రన్ సాధించలేకపోయింది. అక్కడి స్టార్ హీరోలు నటించిన చిత్రాలు కూడా 'పుష్ప' రేంజ్ బిజినెస్ చేయలేకపోయాయి. అందుకే ఇప్పుడు దేశం మొత్తం తెలుగు సినిమా వైపు చూస్తోంది. ఈ క్రమంలో భారీ ధరకు మన చిత్రాల రైట్స్ కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇకపోతే 'పుష్ప: ది రైజ్' సినిమా సూపర్ సక్సెస్ అవడంతో రెండో భాగం 'పుష్ప: ది రూల్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్ మార్కెట్ లో అల్లు అర్జున్ కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. దీన్ని క్యాష్ చేసుకోడానికి మనీష్ షా.. 'అల వైకుంఠపురములో' చిత్రాన్ని హిందీలో డబ్బింగ్ చేసి థియేట్రికల్ చేయడానికి సన్నాహాలు చేశారు. అయితే ఆల్రెడీ ఈ చిత్రాన్ని రీమేక్ చేస్తున్న మేకర్స్ నుంచి అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు 'అల..' ను డైరెక్ట్ టీవీలో ప్రీమియర్ గా ప్రసారం చేస్తున్నారు.



## రాజమౌళి చెప్పుకోరు .. ఆయన గొప్పతనం అదే!



తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకుని వెళ్లిన దర్శకుడిగా రాజమౌళి కనిపిస్తారు. 'శాంతినివాసం' వంటి సీరియల్స్ నుంచి సినిమాల వైపుకు వచ్చిన రాజమౌళి ఈ రోజున దేశం గర్వించదగిన దర్శకులలో ఒకరిగా నిలిచారు. రాజమౌళి అనేది ఒక పేరు కాదు .. ఒక బ్రాండ్ అనేంతగా ఆయన ఎదిగారు. అయినా ఆయన ఎక్కడ చూసినా .. ఎప్పుడు చూసినా చాలా సింపుల్ గా కనిపిస్తుంటారు. ప్రతి విషయంలోను ఆయన చాలా నిబ్బరంగా .. నిండుగా కనిపిస్తూ ఆచి తూచి వ్యవహరిస్తుంటారు. సినిమాలతో పాటు సామాజిక అంశాలపై కూడా ఆయన ఎక్కువగా స్పందిస్తుంటారు. అలాగే ఇతరులకు సహాయ సహకారాలను అందించే విషయంలోను ఆయన ఎంతమాత్రం వెనుకాడరు. ఒక మంచి పనిలో తనతో పాటు మరింతమంది పాల్గొనేలా ఆయన చురుకైన పాత్రను పోషిస్తుంటారు. అలా ఇటీవల ఆయన 'దేవిక' విషయంలో స్పందించారు. 'బాహుబలి' సినిమాకి కో ఆర్డినేటర్ గా పనిచేసిన దేవిక కొంతకాలంగా 'బ్లడ్ కేన్సర్' తో బాధపడుతున్నారు. ట్రీట్మెంట్ అయ్యే ఖర్చు ఆమె స్థాయికి మించిపోయింది. అందువలన ఇతురుల సాయం ఆమెకి అవసరమైంది. ఈ సమయంలోనే రాజమౌళి ఆమెకి సాయపడమంటూ సోషల్ మీడియా ద్వారా రిక్వెస్ట్ చేశారు. అయితే రాజమౌళి మంచి మనసుతో చేసిన ఈ రిక్వెస్ట్ ను కొంతమంది మరోలా అర్థం చేసుకున్నారు. రాజమౌళి వంటి ఒక పెద్ద డైరెక్టర్ ఒక కేన్సర్ బాధితురాలికి పూర్తిస్థాయి ట్రీట్మెంట్ ను ఇప్పించలేరా? ఆ మాత్రం ఖర్చును ఆయన ఒక్కరు భరించలేరా? అంటూ విమర్శలు చేశారు. అయితే ఈ విమర్శలపై రాజమౌళి స్పందించలేదు. 'అన్ స్టాపబుల్' టాక్ షో లో రాజమౌళి పాల్గొనగా ఆ వేదికపై బాలకృష్ణ ఈ విషయాన్ని గురించి ప్రస్తావించారు. 'బసవతారకం కేన్సర్ హాస్పిటల్'కి రాజమౌళి ఎన్నోసార్లు విరాళాలను అందించారు. అయితే ఆ విషయాలను .. వివరాలను బయటికి చెప్పడానికి ఆయన ఇష్టపడలేదు. అలాగే దేవిక కేన్సర్ ట్రీట్మెంట్ కి తనవంతు సాయాన్ని రాజమౌళి అందించారు. ఆ తరువాతనే ఆయన ఇతరులను రిక్వెస్ట్ చేశారు. ఈ విషయంలో రాజమౌళి గారిని విమర్శించడం కరెక్ట్ కాదని అనిపించడం వల్లనే ఈ రోజున ఈ వేదిక ద్వారా నేను చెబుతున్నాను'' అంటూ చెప్పుకొచ్చారు. రాజమౌళి రిక్వెస్ట్ కారణంగా దేవిక ట్రీట్మెంట్ కోసం ఇంతవరకూ 40 లక్షలకి పైగా సమకూరాయట. రాజమౌళి ఎంత మానవతా హృదయంతో స్పందిస్తారనేది ఈ టాక్ షో ద్వారా .. బాలకృష్ణ ద్వారా బయట ప్రపంచానికి తెలుస్తోంది. ఇక ఇప్పుడు రాజమౌళిని విమర్శించినవారు సైతం ప్రశంసించకుండా ఉండలేరు.

## ఫిబ్రవరి 2 న "అశోకవనంలో అర్జున కళ్యాణం" టీజర్




విశ్వక్ సేన్ హీరో గా, రుక్సర్ దిల్లాన్ హీరోయిన్ గా విద్యా సాగర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం. ఈ చిత్రం ను డిజిటల్ పతాకం పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ను ప్రకటించిన సందర్భం నుండి సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు సినిమా పై ఆసక్తి ను పెంచేశాయి. తాజాగా ఈ చిత్రం నుండి టీజర్ ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ ఫిబ్రవరి 2 వ తేదీన విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. జయ్ క్రిష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా లో విశ్వక్ సేన్ సరికొత్తగా కనిపిస్తున్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989